




# ఆకాంక్ష

T/TG/2024/0523/7229/1544

తెలుగు సంచలన దిన పత్రిక



పబ్లిష్ : తెలంగాణ | గురువారం 19 -06-2025 | సంపుటి : 01 సంచిక :190 | ఎడిటర్ : పెనుగొండ సతీష్ | పేజీలు : 08 | వెల : 05 రూ /-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla




# హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్

## తెలంగాణ రైజింగ్‌లో గూగుల్ తోడ్పాటు అవసరమన్న సిఎం

- జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్
- డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని వెల్లడి
- బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణ
- హైదరాబాద్ అనుకూలమనన్న సిఎం రేవంత్



హైదరాబాద్,జూన్ 18(ఆకాంక్ష ): ప్రపంచం మొత్తం డిజిటల్ యుగంగా మారుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డిజిటల్ సమాచారం భద్రంగా ఉంటే ప్రజలు క్షేమంగా ఉన్నట్లే అని చెప్పారు. హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని చెప్పారు. 'గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ.. మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం. నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశాం. ఉత్తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ మారుతోందని ఈ సందర్భంగా అన్నారు.. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ మారాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. తెలంగాణ రైజింగ్‌లో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తున్నాం అన్నారు. ఇక్కడి మహిళలు ధనిక పెట్టుబడిదారులకు పోటీదారులుగా మారుతున్నారు. ప్రభుత్వంలో నూతన ఆవిష్కరణలు, విధానాలు తీసుకొచ్చాం'అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆసియా పసిఫిక్

మిగతాది 2 లో...

# బనకచర్లపై కేంద్రానికి ఫిర్యాదు

## నేడు ఢిల్లీలో కేంద్రమంత్రిని కలవనున్న సిఎం

## పోలవరం-బనకచర్లతో తెలంగాణకు అన్యాం

## ఎంపిలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్



హైదరాబాద్,జూన్18(ఆకాంక్ష ): బనకచర్ల విషయంలో ఎపి దూకుడుకు కళ్లెం వేసేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ మేరకు గురువారం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌ని సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిల నేతృత్వంలోని బృందం కలవనుంది. బుధవారం సాయంత్రం గోదావరి-బనకచర్లపై ఎంపిలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశానికి సిఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ఎంపిలు, బిజెపి ఎంపిలు డికె అరుణ, రఘునందన్ రావు, బిఆర్ఎస్ ఎంపి రవిచంద్ర, ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. పోలవరం-బనకచర్ల విషయంలో ఎపి విభజన చట్టాన్ని ఉల్లంఘిస్తోందని అన్నారు. ఎపి రిపోర్ట్పై స్పందించాలని కేంద్రం తమని అడిగిందని తెలిపారు. పూర్తిస్థాయి నివేదికను కేంద్రానికి సమర్పిస్తామని ఉత్తమ్ పేర్కొన్నారు. తను, సిఎం ఢిల్లీకి వెళ్లి రాష్ట్ర అభ్యంతరాలను తెలుపుతామని స్పష్టం చేశారు. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు తెలంగాణ నీటి హక్కులకు పెద్ద దెబ్బ అని తెలిపారు. ఈ ప్రాజెక్టును పరిశీలించడం అంటే రాష్ట్ర హక్కులను కాలరాయడమే అని అన్నారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును తిరస్కరించాలని కేంద్రానికి స్పష్టంగా చెప్పామని వెల్లడించారు. గోదావరి ట్రిబ్యునల్ అవార్డును బనకచర్ల ప్రాజెక్టు ఉల్లంఘిస్తుందని.. తెలంగాణకు అనుకూలమైన ఇచ్చంపల్లిని ఎపి వ్యతిరేకించిదని మండిపడ్డారు. అత్యవసరంగా పోలవరం ప్రాజెక్టు అథారిటీ సమావేశం ఏర్పాటు చేయాలని కోరామన్నారు. తెలంగాణ వాటా 968 టిఎంసిలలో కట్టుకొనే ప్రాజెక్టులను ఎపి వ్యతిరేకించిందని.. బనకచర్ల వల్ల మన వాటా జలాలకు కూడ భవిష్యత్తులో ఎదురుదెబ్బ తగులుతుందని అన్నారు. పూర్తయిన ప్రాజెక్టులకు అధిక కేటాయింపులను భవిష్యత్తులో ఎపి అడుగుతుందని పేర్కొన్నారు. దీనిపై కేంద్రానికి జనవరి 22న అభ్యంతరాలను చెప్పామన్నారు. అయితే ఎపి నుంచి డిపిఆర్ అందలేదని కేంద్రం సమాధానం ఇచ్చిందని తెలిపారు.

# బనకచర్లపై అవసరమైతే సుప్రీంకు వెళతాం

## గోదావరి- బనకచర్లను వ్యతిరేకిస్తూ కేంద్రాని తీర్మానం

## రాష్ట్రప్రయోజనాలు కాపాడడంలో రాజీపడం

## అఖిలపక్ష ఎంపిల భేటీ తరవాత మీడియాతో సిఎం రేవంత్



హైదరాబాద్,జూన్18(ఆకాంక్ష ): జగన్‌తో మిలాఖత్ అయిన తరవాతనే ఆనాటి సిఎం కెసిఆర్ గోదావరి జలాలను రాయలసీమకు తరలించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆనాడు 2019 అక్టోబరులో కేసీఆర్, జగన్ కలిసి గోదావరి జలాలను రాయలసీమకు తరలించటంపై చర్చించు కున్నారని అన్నారు. . గోదావరి- బనకచర్ల ప్రాజెక్టుకు ఆనాడే అంకురార్పణ జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గోదావరి-

మిగతాది 2 లో...

### గోదావరి వృధా జలాలను

# వాడుకోవాల్సిందే

## ఆనాడు కెసిఆర్ అభిప్రాయం కూడా ఇదే

## బనకచర్లకు తరలించలన్న ప్రతిపాదన సమ్మతం కాదు

## బిసి రిజర్వేషన్ల కోసం 17న రైల్‌రోకో

## ఎమ్మెల్సీ కవిత వెల్లడి



హైదరాబాద్,జూన్18(ఆకాంక్ష ): తెలంగాణ రాజకీయాల్లో హీట్ పెరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన ఆమె, ముఖ్యమంత్రి చర్యలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపి, సమస్యకు పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. 'బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు నష్టం జరగదని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు చెబుతుండగా, గోదావరి జలాలను తరలించేందుకు కేసీఆర్ అప్పుడు ఒప్పుకున్నారని చెబుతున్నారు. ఈ విషయంపై స్పష్టత ఇవ్వాలనుకుంటున్నాను. కేసీఆర్ గోదావరి

మిగతాది 2 లో...

# సాగునీటి ప్రాజెక్టులపై ఉద్దేశ్యపూర్వక నిర్లక్ష్యం

## కెసిఆర్ అధ్యక్షతన త్వరలో బిఆర్ఎస్ నేతల భేటీ

## తెలంగాణ రైతాంగం పక్షాన పోరాటానికి సిద్దం



హైదరాబాద్,జూన్18(ఆకాంక్ష ): బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. త్వరలో పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశం కానున్నారు. ఇక రైతుల పక్షాన మరో పోరాటానికి సిద్ధమవుతున్నారు. తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ వైఖరికి వ్యతిరేకంగా సమావేశం ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ చూపిస్తున్న ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంపై తెలంగాణ రైతాంగం తరపున పోరాటానికి

మిగతాది 2 లో...

# సెటిల్‌మెంట్లకు అడ్డాలుగా పోలీస్ స్టేషన్లు

## పోలీసుల తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

## కరికె కుంటయ్య కుటుంబానికి పరామర్శ

రాజన్న సిరిసిల్ల,జూన్18(ఆకాంక్ష ) :కాంగ్రెస్ హయాంలో సెటిల్‌మెంట్లకు అడ్డాలుగా పోలీస్ స్టేషన్లు మారాయని పోలీసుల తీరు మారాయని సిరిసిల్ల శాసనసభ్యుడు, మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఆత్మహత్యకు పాల్పడిన మాజీ ఎంపిటిసి, బిఆర్ఎస్ నాయకుడు కరికె కుంటయ్య మృతదేహానికి నివాళులు అర్పించి, అతని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. అనంతరం ఆసుపత్రి

మిగతాది 2 లో...




# గాంధీభవన్‌లో వినతుల స్వీకరణ:సమస్యల పరిష్కారంపై మంత్రి తుమ్మల

హైదరాబాద్,జూన్18 ఆకాంక్ష : రాష్ట్రంలోని పేద, బడుగు బలహీనవర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి గాంధీభవన్‌లో మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ ఆదేశాల మేరకు ప్రతివారం ఒక్కో మంత్రి గాంధీభవన్‌కు వచ్చి పేదల నుంచి వివిధ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. సమస్యలను బట్టి సంబంధిత జిల్లా కలెక్టర్లు, మంత్రులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు వివరించారు. గాంధీభవన్‌కు వెళితే తమ సమస్యలు పరిష్కారమవుతాయన్న నమ్మకం, విశ్వాసం కలిగించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గాంధీ భవన్ నుంచి వచ్చే ప్రతి అంశానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు సూచించినట్టు మంత్రి వెల్లడించారు.



# జమ్మూ కాశ్మీర్‌లో మూడో జోక్యం సహించం

## ట్రంప్‌కు స్పష్టం చేసిన ప్రధాని మోదీ
## భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడి



**న్యూఢిల్లీ,జూన్ 18(ఆకాంక్ష ):** జమ్మూ కాశ్మీర్ అంశంపై పాకిస్థాన్‌తో జరిపే చర్చల్లో మూడో పక్షం మధ్యవర్తిత్వం అవసరం లేదని.. అలా జరగాలని తాము కోరుకోవడం లేదని భారత్ కుండ బద్దలు కొట్టింది. ఈ విషయాన్ని యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ మేరకు భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బుధవారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. జీ 7 సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ కెనడా వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా యూఎస్ అధ్యక్షుడు ట్రంప్‌కు జమ్మూ కశ్మీర్ అంశంపై ఫోన్ ద్వారా ప్రధాని మోదీ స్పష్టం చేశారని ఆయన వివరించారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని తొలుత తెరపైకి పాకిస్థాన్ తీసుకు వచ్చిందని ఈ సందర్భంగా ట్రంప్‌కు ప్రధాని మోదీ గుర్తు చేసినట్లు వివరించారు. మంగళవారం రాత్రి ప్రధాని మోదీతో ట్రంప్ ఫోన్‌ల్లో మాట్లాడారని చెప్పారు. ఆ క్రమంలో అపరేషన్ సిందూర్‌పై ట్రంప్ వివరాలు అడిగినప్పుడు.. అందుకు సంబంధించిన అంశాలను ఆయనకు ప్రధాని మోదీ సోదాహరణగా వివరించారని పేర్కొన్నారు. క్రమంలో జమ్మూ కశ్మీర్ విషయంలో మూడో పక్షం మధ్యవర్తిత్వాన్ని అంగీకరించే ప్రసక్తే లేదని ట్రంప్‌కు మోదీ స్పష్టం చేశారన్నారు. తద్వారా భారత్, పాకిస్థాన్ మధ్య పలు దఫాలుగా చర్చలు జరిపి.. ఇరుదేశాల మధ్య యుద్ధాన్ని తానే నిలువరించా నంటూ ట్రంప్ చేస్తున్న ప్రకటనలకు ప్రధాని మోదీ బలమైన సమాధానం ఇచ్చినట్లు అయిందని విక్రమ్ మిస్రీ వివరించారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం ప్రధాని మోదీ తొలిసారి జాతిని ఉద్దేశించి మాట్లాడుతూ.. పాకిస్థాన్‌లో చర్చలు జరిపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాక్ అక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను నాశనం చేసి.. ఆ ప్రాంతాన్ని భారత్‌కు తిరిగి ఇవ్వాలని ఆయన స్పష్టం చేసిన విషయం విదితమే. ప్రిల్ 22వ తేదీ జమ్మూ కశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు మరణించారు. ఈ ఘటనకు తామే బాధ్యులమంటూ ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌పై భారత్ తీవ్ర ఆంక్షలు విధించింది. అదే తరహాలో పాకిస్థాన్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా కీలక నిర్ణయాలు తీసుకుంది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆ క్రమంలో పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను ఆపరేషన్ సిందూర్ పేరిట భారత్ సైన్యం దాడులు నిర్వహించి.. ధ్వంసం చేసింది. ఈ దాడుల్లో 100 మందికిపైగా ఉగ్రవాదులు మరణించారు. అనంతరం పాక్ సైతం భారత్ భూభాగంలోని క్షిపణులు, డ్రోనులతో దాడులకు దిగింది. వీటిని భారత్ అడ్డుకున్న సంగతి తెలిసిందే.

# ఇరాన్ అనుమూలాలు లక్ష్యంగా దాడులు

## సెంట్రిఫ్యూజ్‌ల తయారీ కేంద్రంపై ఫైటర్ జెట్లు దాడి

**న్యూఢిల్లీ,జూన్ 18(ఆకాంక్ష ):** ఇరాన్ అణుమూలాలను దెబ్బతీయడమే లక్ష్యంగా ఇజ్రాయిల్ దాడులు సాగిస్తోంది. ఇప్పటికే ఈ విషయం ఇజ్రాయిల్ స్పష్టం చేసింది. ఇరాన్ నుంచి ఎన్ని ఎదురుదెబ్బలు తగిలినా.. దాని అణు కార్యక్రమాన్ని దెబ్బతీసేంతవరకు ఇజ్రాయెల్ ఆగేటట్లు లేదు. తాజాగా టెహ్రాన్ అణు కార్యక్రమానికి అత్యంత కీలక పరికరమైన సెంట్రిఫ్యూజ్‌ల తయారీకేంద్రంపై ఐడీఎఫ్ ఫైటర్ జెట్లు దాడి చేశాయి. ఆ దేశ రాజధాని సమీపంలోని ఈ కేంద్రంపై దాదాపు 50 యుద్ధ విమానాలు ఏకకాలంలో విరుచుకుపడ్డట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. దీంతోపాటు చాలా ఆయుధ తయారీ కేంద్రాలను కూడా ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. అణుబాంబుల తయారీలో సెంట్రిఫ్యూజ్‌లు కీలక పాత్ర పోషిస్తాయి. వాస్తవానికి అణుబాంబులో యురేనియం 238ను ప్రాసెస్ చేసి వెలికితీసిన యూరేనియం 235 మూలకాన్ని వినియోగిస్తారు. ఇందుకోసం సెంట్రిఫ్యూజ్ అనే పరికరాన్ని వాడతారు. యురేనియం 238 కొన్ని రసాయనిక చర్యలతో.. యురేనియం హెక్సాఎ÷-లోరైడ్ గ్యాస్‌గా మారుస్తారు. దీనిని సెంట్రిఫ్యూజులోకి పంపించి ప్రాసెస్ చేస్తారు. ఈ క్రమంలో అవి దాదాపు 50,000 ఆర్పీఎంకు పైబడిన వేగంతో తిరిగి భారంగా ఉండే యురేనియం 238కి దూరంగా చేరతాయి. ఇక యురేనియం 235 మూలకాలన్నీ మధ్యభాగానికి చేరతాయి. ఇలా పదేపదే చేసి అణుబాంబుకు యురేనియం సేకరిస్తారు. ఇజ్రాయెల్ దళాలు ఇప్పటికే చేసిన వైమానిక దాడుల్లో ఇరాన్‌లోని అతిపెద్ద అణుకేంద్రమైన నతాంజ్ తీవ్రంగా దెబ్బతిన్నట్లు అంతర్జాతీయ అణుశక్తి సంస్థ నిన్న రాత్రి ధ్రువీకరించింది. దీంతో ఆ సంస్థ ప్రాథమిక అంచనాలను సవరించినట్లైంది. గతంలో ఈ సంస్థ అధిపతి గ్రోసి స్పందిస్తూ.. ఈ కేంద్రం అండర్‌గ్రౌండ్ నిర్మాణాలకు పెద్దగా నష్టం లేదని పేర్కొన్నారు. కానీ, ఆ తర్వాత అంచనాలను మార్చుకోవాల్సి వచ్చింది. ఉపగ్రహాల నుంచి సేకరించిన హైరిజల్యూషన్ చిత్రాలను విశ్లేషించిన తర్వాత ఈ నిర్ణయానికి వచ్చారు. న్యూక్లియర్ థ్రెట్ ఇనీషియేటివ్ కథనం ప్రకారం ఈ కేంద్రంలో సుమారు 50,000కు పైగా సెంట్రి ఫ్యూజ్‌లను అమర్చే అవకాశం ఉంది. ప్రస్తుతం దీనిలో 14,000కు పైగా అమర్చారు. వాటిల్లో చాలావరకు ఈ దాడిలో దెబ్బతిని ఉండొచ్చని అంచనా.

# డిఎన్ఎ పరీక్షలతో మృతుల గుర్తింపు

**అహ్మదాబాద్,జూన్ 18(ఆకాంక్ష ):** అహ్మదాబాద్‌లోప్రమాదానికి గురైన ఎయిరిండియా బోయింగ్ విమాన మృతుల గుర్తింపు ప్రక్రియ కొలిక్కి వచ్చింది. డిఎన్ఎ టెస్టుల ద్వారా గుర్తించిన వారి శరీరీ భాగాలను వారి కుటుంబాలకు అప్పగించారు. విపరీతమైన వేడిలో కాలిన శరీరాలను డెన్ఎ ద్వారా గుర్తించడం కష్టసాధ్యం గా మారినా చివరకు ప్రక్రియను ముగించారు. ప్రమాదం వాటిల్లిన ఐదు రోజుల తర్వాత 163 మృతదేహాల గుర్తింపు పక్రియ పూర్తయింది. దీనికోసం డీఎన్‌యే పరీక్షలపై ఆధారపడిన విషయం తెలిసిందే. 124 భౌతికకాయాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. విమానంలో ఉన్న 242 మందిలో ఒక్కరు మినహా అందరూ, బయట మరో 29 మంది ఈ ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఎయిరిండియా పైలట్ సుమిత్ సభర్వాల్‌కు మంగవారం ముంబయిలో అంత్యక్రియలు నిర్వహించారు. 35 ఏళ్లుగా పనిచేస్తూ ఎంతోమందిని ఆయన తీర్చిదిద్దారని సహచరులు చెమర్చిన కళ్లతో గుర్తుచేసుకున్నారు. మృతిచెందిన సిబ్బందిలో మరికొందరి అంత్యక్రియలు కూడా పూర్తయ్యాయి. ప్రమాదంపై విచారణ చేపట్టిన బృందం మూడు నెలల్లో నివేదిక సమర్పించనుందని పౌరవిమానయాన శాఖ సహాయమంత్రి మురళీధర్ మొహోల్ తెలిపారు. ఎయిరిండియా వద్దనున్న 34 బోయింగ్-787 డ్రీమ్‌లైనర్ విమానాల్లో 12 వాటికి తనిఖీలు పూర్తయ్యాయని, వాటిలో ఎలాంటి లోపాలు బయటపడలేదని పుణెలో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ నెల 12న బీజే వైద్య కళాశాల హాస్టల్ భవనంపై విమానం కుప్పకూలి, మంటలు చెలరేగడంతో.. అందులోని విద్యార్థులు భయాందోళనకు గురికావడంపై మరో వీడియోలో వెలుగులోకి వచ్చింది. ప్రాణాలు కాపాడుకునేందుకు కొందరు విద్యార్థులు రెండు, మూడు అంతస్తుల్లోని బాల్కనీల నుంచి బెడ్‌షీట్లు, తాళ్ల సాయంతో కిందికి దూకడం అందులో కనిపించింది. భవనానికి ఒకవైపు భారీగా మంటలు చెలరేగగా.. మరోవైపు నుంచి వీరు కిందికి దూకుతున్నట్లు వీడియోలో ఉంది. ప్రమాద బాధితులకు అవసరమైన న్యాయసాయం అందించడానికి గుజరాత్ రాష్ట్ర న్యాయసేవల సంస్థ ముందుకు వచ్చింది. మానసిక చికిత్స అవసరమైనా తగిన ఏర్పాట్లు చేస్తామని తెలిపింది.

# హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్



ప్రాంతంలో గూగుల్ మొదటి సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇది ప్రపంచంలో ఐదవది మాత్రమే అని తెలిపారు. గూగుల్ ప్రారంభించినప్పటి నుంచి ప్రపంచం మారిపోయిందని.. నేడు మన జీవితాలు పూర్తిగా డిజిటల్‌గా మారాయన్నారు. గోప్యత, భద్రత గురించి నేడు ఆందోళన చెందుతున్నామని తెలిపారు. మన ఆర్థిక వ్యవస్థ, మన ప్రభుత్వం, మన జీవితాలు డిజిటల్‌గా మారాయి. డిజిటల్ సురక్షితంగా ఉంటే, మనం మరింత అభివృద్ధి చెందుతామని చెప్పుకొచ్చారు. అధునాతన సైబర్ సెక్యూరిటీ, భద్రతా పరిష్కారాల కోసం గూగుల్ ఈ సైబర్ సెక్యూరిటీ హబ్‌ను ఉపయోగి స్తున్నందుకు గర్విస్తున్నట్లు తెలిపారు. ఇది నైపుణ్య అభివృద్ధిపై దృష్టి పెడుతుందన్నారు. ఉపాధిని సృష్టించడంతో పాటు దేశం సైబర్ భద్రతా సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. చెడు చేయవద్దన్నది గూగుల్ సంస్థ సిద్ధాంతమని.. ఈ విధానాన్ని తాను ఇష్టపడుతున్నట్లు తెలిపారు. గూగుల్‌లా, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మంచిని మాత్రమే చేస్తుందని నమ్ముతున్నానన్నారు. ఈ విధానం వల్ల ప్రయోజనాలు కొంత నెమ్మదిగా కనిపిస్తాయని.. అయితే మనం దీర్ఘకాలికంగా దృష్టిపెట్టి పనిచేయాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థలు ఉత్తమ పెట్టుబడికి అనుకూల రాష్ట్రం కోసం శోధిస్తే దానికి సమాధానం తెలంగాణ అని వస్తుందన్నారు. సెర్చ్‌లో మొదటి లింక్ హైదరాబాద్ వస్తుందని సీఎం రేవంత్ అన్నారు. దీనిని తెలంగాణ రైజింగ్ అని పిలుస్తామని... 2035 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. 1 కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. గూగుల్ ఆఫీస్ పక్కన రెండున్నర ఎకరాల్లో స్వయం సహాయక సంఘాల మహిళల కోసం స్టాల్స్ ఏర్పాటు చేశామని.. రైతులను సంపన్నులుగా తయారు చేయడంతో పాటు సంతోషంగా ఉంచాలను కుంటున్నామని తెలిపారు. యువతలో నైపుణ్యాలు పెంచడంతో పాటు వారికి ఉపాధి కల్పించాలని అనుకుంటున్నట్లు చెప్పారు. అందుకు గూగుల్ మద్దతు కావాలని.. తెలంగాణ రైజింగ్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా కావాలని కోరుకుంటున్నామన్నారు. గూగుల్, హైదరాబాద్ పాత స్నేహితులన్నారు. 2007లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గూగుల్ తన మొదటి కార్యాలయాన్ని ఇక్కడ ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. దాదాపు 7,000 మంది గూగుల్ ఉద్యోగులు నేడు హైదరాబాద్‌ను తమ ఇల్లుగా భావిస్తున్నా రన్నారు. విద్య, భద్రత, మ్యాప్‌లు, ట్రాఫిక్, స్టార్టప్‌లు, ఆరోగ్యం ఇలా అనేక రంగాలలో గూగుల్‌తో కలిసి పనిచేస్తున్నామన్నారు. గూగుల్ ఒక వినూత్న సంస్థ, తమది ఒక వినూత్న ప్రభుత్వమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించినట్లు చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వాలు ట్రాన్సజెండర్స్‌ని నిర్లక్ష్యం చేశాయన్నారు. జీహెచ్‌ఎంసీ కూడా వివిధ పనుల కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించుకుంటోందన్నారు. నాణ్యమైన విద్య తమ లక్ష్యమని.. ఇందుకోసం యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకువస్తున్నామని తెలిపారు. తెలంగాణలో ప్రతీ సంవత్సరం 1.10 లక్షల ఇంజనీర్స్ కాలేజ్‌ల నుంచి వస్తున్నారని... చాలా మంది విద్యార్థులకు నైపుణ్యం ఉండడం లేదన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపు కోసం ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందరికీ ఆరోగ్యం తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇవే తన ప్రధాన ఆవిష్కరణలన్నారు. 'గూగుల్ లాగానే, నా ప్రభుత్వంలో భాగస్వాములైన మహిళలు, యువత, రైతులు, పేదలు, మధ్యతరగతి, సీనియర్ సిటిజన్లు, పిల్లలకు ఉన్నతమైన జీవన ప్రమాణాలు కల్పించాలని కోరుకుంటున్నాను. మనం కలిసి గొప్ప ప్రమాణాలను సృష్టిద్దాం. హైదరాబాద్‌లో మీ కొత్త సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేసినందుకు మరోసారి అభినందిస్తున్నాను. మేం గర్వపడేలా మీరు పనిచేస్తారని విశ్వసిస్తున్నాను' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఆసియా-పసిఫిక్ రీజియన్‌లో టోక్యో తర్వాత గూగుల్ మొదలుపెట్టిన రెండో సెంటర్ ఇది. ఇక ప్రపంచవ్యాప్తంగా చూస్తే ఇది ఐదవది కావడం గమనార్హం. గతేడాది ఆగస్టులో సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి, హైదరాబాద్‌లో ఈ సెంటర్ ఏర్పాటు చేయాలని కంపెనీ ప్రతినిధులను కోరారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రతా వ్యవస్థలు, ఆన్‌లైన్ సేఫ్టీ టూల్స్‌ను అభివృద్ధి చేయడంలో ఇది కీలకంగా పనిచేయనుంది. ప్రపంచ నిపుణులు, పరిశోధకులు ఇందులో భాగమవుతారు. ఈ కేంద్రం ద్వారా వేలాది ఉద్యోగ అవకాశాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రాష్ట్ర యువతకు లభించే అవకాశముంది. ఐటీ రంగంలో తెలంగాణ మరింత ముందుకు దూసుకుపోతుందన్నది ఈ అభివృద్ధి సంకేతం.



# సాగునీటి ప్రాజెక్టులపై ఉద్దేశ్యపూర్వక నిర్లక్ష్యం

బీఆర్ఎస్ పార్టీ రెడీ అయింది. సాగు నీటి ప్రాజెక్టులదనిర్మాణం, నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యంపై చర్చించేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సారథ్యంలో త్వరలోనే కీలక సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నది. బీఆర్ఎస్ ముఖ్య నాయకులు హాజరయ్యే ఈ ఉన్నతస్థాయి సమావేశంలో సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అలసత్వం, రైతు వ్యతిరేక వైఖరిపై ప్రధానంగా చర్చిస్తారు. ఃాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మౌనం వహించడంపైన చర్చించనున్నారు. బీఆర్ఎస్ హయాంలో 90 శాతం పూర్తి అయిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పక్కనబెట్టడంతో పాటు 2 పిల్లర్లు కుంగాయన్న సాకుతో మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను నాయకులకు కేసీఆర్ వివరిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యంతో కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో లక్షల ఎకరాల్లో రైతులకు సాగునీరు అందకుండా పోతున్నది. రాజకీయ దురుద్దేశంతోనే అన్నదాతలపైన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కక్ష కట్టినట్లు వ్యవహరిస్తున్న నేపథ్యంలో తదుపరి కార్యాచరణ పై చర్చించనున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకుండా ప్రభుత్వం చూపుతున్న అలసత్వం వలన తెలంగాణకు తీరని నష్టం కలుగుతుందని, ఈ అంశంలో ఉద్యమ కార్యాచరణకు బీఆర్ఎస్ ప్రణాళికలు సిద్ధం చేయనుంది. ఏడాదిన్నర కాలంగా తెలంగాణ రైతులను నిండా ముంచుతున్న కాంగ్రెస్ ద్రోహాన్ని ఈ కీలక సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సమగ్రంగా చర్చించనున్నారు. ఈ క్రమంలో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం జరగనుంది. రైతుల కొరకు ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని నిర్ణయించారు. కాగా.. జూన్ 15న మాజీ మంత్రి హరీష్‌రావు, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేఖ రాసిన విషయం తెలిసిందే. గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. అలాంటి వేళ.. తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదివారం లేఖ రాశారు. గోదావరి - బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ కారణంగా గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన 200 టీఎంసీల గోదావరి నీటిని బనకచర్ల వరకు తరలించేందుకు మూడు దశల్లో ప్రాజెక్ట్ డిజైన్, కేంద్రానికి పీఎఫ్ఆర్ సమర్పించడం.. తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమేనని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు ఆ లేఖలో స్పష్టం చేశారు.

# సెటిల్‌మెంట్లకు అడ్డాలుగా పోలీస్ స్టేషన్లు

ఆవరణలోనే మీడియాతో ఆయన మాట్లాడుతూ..బాధితులు తమకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్‌కు వస్తే వారిపైనే కేసులు నమోదు చేయడం సరికాదని అన్నారు. కరికవేణి కుంటయ్య తమ పార్టీ కార్యకర్త అని, ఈ నెల 16న హైదరాబాద్‌లో తనను ఎసిబి అధికారులు పిలిచినప్పుడు ఆయన హైదరాబాద్ వచ్చి తనకు ధైర్యం చెప్పాడని తెలిపారు.ఆరోజు రాత్రికల్లా ఇంటికి తిరిగివచ్చిన తరువాత ఏమైందో గాని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం అందడంతో మంచి వైద్యం అందించాలని పార్టీ నేతలకు సూచించానని అన్నారు. విషం తాగిన కుంటయ్య కిడ్నీలు ఫెయిలయ్యాయని, దురదృష్టవశాత్తు మంచి కార్యకర్తను కోల్పోయామని విచారం వ్యక్తం చేశారు. లోపల తుఫాన్ వంటి బాధలను దాచుకుని ప్రజల కోసం పనిచేసిన కుంటయ్య తనకు అన్యాయం జరుగుతోందని, తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని పోలీసులను ఆశ్రయిస్తే అతనిపైనే కేసు నమోదు చేయడం దారుణమని మండిపడ్డారు. పోలీసుల తీరుతో తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైన కుంటయ్య ఆత్మహత్యకు పాల్పడ్డాడని అన్నారు. పోలీసులు సివిల్ తగాదాల్లో జోక్యం చేసుకోవడం మంచిది కాదన్నారు. ప్రభుత్వం పోలీసుల తీరును అదుపులో పెట్టాలన్నారు. కుంటయ్య పెద్దకర్మ వరకు అయ్యే అన్ని ఖర్చులు పార్టీయే భరిస్తుందని అన్నారు. మృతుడి కుటుంబానికి అన్నిరకాలుగా తాము అండగా ఉంటామన్నారు. అతని ఇద్దరు పిల్లల చదువులు, పెళ్లిళ్లు అన్నీ పార్టీ చూసుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ సుంకె రవిశంకర్, జడ్‌పి మాజీ ఛైర్మన్ తుల ఉమ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.



# బనకచర్లపై అవసరమైతే సుప్రీంకు వెళతాం

బనకచర్ల ప్రాజెక్టు విషయంపై అఖిలపక్ష ఎంపీలతో సమావేశం అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. గోదావరి-బనకచర్లపై అవసరమైతే సుప్రీంకోర్టుకైనా వెళ్లాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. నీటి ఒప్పందాలపై నిపుణులైన న్యాయవాదులను నియమించుకుంటాం. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకునేందకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. గోదావరి-బనకచర్లను వ్యతిరేకిస్తూ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని నిర్ణయించాం. అన్ని పార్టీలను కలుపుకొని పోరాడుతాం అని వివరించారు. నిజానికి రాయలసీమకు గోదావరి జలాల తరలింపులో సహకరిస్తామని కేసీఆర్ అన్నట్టు నమస్తే తెలంగాణలో రాశారని సీఎం తెలిపారు. రాజకీయాలు ఎలా ఉన్నా రైతుల విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. బనకచర్ల వ్యవహారంపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై విపక్షాలతో చర్చించినట్లు చెప్పారు. తెలంగాణకు గోదావరి, కృష్ణా నదులే జీవనాధారమని, ఈ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాలే ముఖ్యమని పేర్కొన్నారు. '2192016న కేంద్ర ప్రభుత్వం అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహించింది. ఏటా 3వేల టీఎంసీల నీరు వృథాగా గోదావరి నీరు సముద్రంలో కలుస్తోందని అపెక్స్ కౌన్సిల్ భేటీలో కేసీఆర్ అన్నారు. 3వేల టీఎంసీలు వృథాగా పోతున్నాయని మొదట మాట్లాడింది కేసీఆరే. అపెక్స్ కౌన్సిల్ భేటీలో ఎవరు ఏం మాట్లాడారో అంతా దస్త్రాల రూపంలో ఉంది. రాయలసీమకు గోదావరి జలాల తరలింపుపై చర్చించుకున్నామని ఆనాడు తెలంగాణ, ఏపీ మంత్రులు మీడియాకు చెప్పారు. తెలంగాణకు కృష్ణాలో 299 టీఎంసీలు సరిపోతాయని ఆనాడు కేసీఆర్ ఒప్పుకొని సంతకం చేశారు. ఆనాడు కేసీఆర్ చేసిన సంతకం ఇవాళ తెలంగాణకు ప్రతిబంధకంగా మారింది' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న భారాస ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అభ్యంతరం తెలిపారు. ఆనాడు తెలంగాణ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కేసీఆర్ మాట్లాడారని వివరణ ఇచ్చారు. కృష్ణానదిని కలుపుతూ గోదావరి జలాలు తీసుకెళ్తే అభ్యంతరం లేదని కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. సమావేశం పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో జరుగుతోందన్నారు.



## శారద నగర్ లో కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ పర్యటన



**శేరిలింగంపల్లి ప్రతినిధి..** హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని శారద నగర్ కాలనీ(గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ) లో హఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి పూజిత జగదీశ్వర్ గౌడ్ తో కలిసి పర్యటించారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధికి ఎంతగానో సహకరించిన స్థానిక కార్పొరేటర్లను నూతన కార్యవర్గం సభ్యులు సన్మానించారు అనంతరం నూతనంగా ఎన్నికైన కాలనీ అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ మరియు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి శ్రీ వి పూజిత జగదీశ్వర్ గౌడ్ ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీలో చేపటాల్సిన అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు,కాలనీ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతోందని,తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలింగ్ యాదగిరి గౌడ్,కనకమామిడి నరేందర్ గౌడ్ ,కాలనీ అధ్యక్షులు త్రినాథ్,కాలనీ సభ్యులు రవి కిరణ్,శ్రీనివాస్,రంగ రావు,వినయ్,శ్రీదేవి,శారద తదితరులు పాల్గొన్నారు..

## నడిగడ్డ తాండ వాసులను ఇబ్బందులు పెట్టకూడదు.. నేషనల్ కమీషన్ ట్రైబ్ఆదేశాలు



**శేరిలింగంపల్లి ప్రతినిధి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో గల మియాపూర్ డివిజన్ లోని నడిగడ్డ తాండ వాసులను సి అర్ పి ఎఫ్ సిబ్బంది గత కొన్ని సంవత్సరాలనుండి ఇబ్బంది పెడుతున్నారనీ గతం లో అనేక సార్లు అన్ని శాఖల అధికారులకు పిర్యాదు చేశారు. అందులో భాగంగా నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్ వారికి కూడా పిర్యాదు చేయగా వారు బుధవారం రోజు డిస్టిక్ రెవిన్యూ, సి అర్ పి ఎఫ్, కస్టోడియన్ ఎనిమి ప్రాపర్టీ ఫర్ ఇండియా వారిని సమాచార సేకరణ కు పిలిచారు. అందులో రెవిన్యూ నుండి డిప్యూటీ కలెక్టర్, సీఅర్ పి ఎఫ్ నుండి డైరెక్టర్ జనరల్, కమా%శీ%డెంట్ హాజరయ్యారు. కమిషన్ మెంబెర్ అయినా జాటోతూ హుస్సేన్ నాయక్ మాట్లాడుతు నడిగడ్డ తాండ వాసులు భారత దేశానికి స్వతంత్రం రాకముందు నుండి జీవిస్తున్నారనీ, వారిని మీరు ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని ప్రశ్నించారు. దానికి అధికారులు సమాధానం మేము కాపలాదారుల మాత్రమేనని, దానికి ఓనరు కస్టోడియన్ ఎనిమి ప్రాపర్టీ ఫర్ ఇండియా వారు ఏది చెప్తే అదే చేస్తామని తెలిపారు. అందుకు కమిషన్ మెంబెర్ వారిమీద అగ్రహించి సి ఈ పి ఐ వారు రాలేదు వారికి మెమో జారిచేయండని ఆదేశించారు. అలాగే సి అర్ పి ఎఫ్ వారిని కూడా సిఈ పిఐ వారికి ఎస్టి కమిషన్ తాండ వాసులకు ఇబ్బందులు కలుగ చేయకూడదు మరియు మౌలిక సదుపాయాలకు ఆటంకం కలిగించొద్దు అని ఆదేశాలు జారీ చేయండనీ, అంతే కాకుండా మనము తండాను సి అర్ పి ఎఫ్, కస్టోడియన్ వారు, డిస్టిక్ కలెక్టర్ అందరం కలిసి విజిట్ చేద్దాం అని సూచించినట్లు నడిగడ్డ తండా గిరిజన సంక్షేమ అధ్యక్షులు ఆల్వార్ స్వామి నాయక్ తెలిపారు.

## మృతుల కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే - చల్ల నారాయణ రెడ్డి



**కాటారం,(ఆకాంక్ష న్యూస్):** మేడిగడ్డ వద్ద గోదావరిలో జారిపడి యువకులు చనిపోయిన సంఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ బీజేపీ రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని తప్పుపట్టారు. జూన్ 7న అంబటిపల్లి మేడిగడ్డ వద్ద గోదావరిలో ఆరుగురు యువకులు మృతిచెందిన ఘటన హృదయవిదారకమని, వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాల్సిన బాధ్యత వహించాలన్నారు.మృతుల్లో పట్టి మధుసూదన్, పట్టి శివ మనోజ్, కర్ణాల సాగర్, తాగరి రక్షిత్‌లు మరియు కోర్లకుంటకు చెందిన ఇద్దరు యువకుల కుటుంబాలను బీజేపీ తరపున పరామర్శించిన ఆయన, పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ వద్ద సెక్యూరిటీ లేకపోవడం, ప్రమాద హెచ్చరిక బోర్డులు లేకపోవడమే ఈ విషాదానికి కారణమని, ఇది ప్రభుత్వ ఘోర నిర్లక్ష్యాన్ని సూచిస్తున్నదన్నారు.మంథని శాసనసభ్యుడు, రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేసిన నారాయణ రెడ్డి, ప్రతి మృతుని కుటుంబానికి రూ.10 లక్షల ఎక్సగ్రేషియా, కుటుంబ సభ్యుల్లో అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన పరామర్శ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్, మాజీ అధ్యక్షులు శ్రీమన్నారాయణ, సూరం మహేష్, గుజ్జుల శంకర్, కొక్కు శ్రీను, లింగంపల్లి జోగేష్, వంశీధర్ రావు, కొక్కు రాకేష్, ఓడేటి బాలిరెడ్డి, ఎంఆర్ యాదవ్, దుర్గం తిరుపతి, శ్రీశైలం, సురేష్, సతీష్ తదితర బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లా గారిని పరామర్శించిన తెలంగాణ ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు గారు



**హైదరాబాద్:** ఇటీవల స్వల్ప ప్రమాదానికి గురై హైదరాబాద్ లోని సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి గారిని బుధవారం తెలంగాణ ఐటీ, పరి శ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు గారు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా గారిని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# రవికుమార్ యాదవ్ చొరవతో మదీనాగూడ ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ.

### బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్



**శేరిలింగంపల్లి ప్రతినిది** ఇటీవల కురిసిన భారీ వర్షం కారణంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మదీనాగూడ ప్రభుత్వ పాఠశాలలో వరద నీరు చేరడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ స్థానిక నాయకులతో కలసి పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు సహా ఉపాధ్యాయుల గోడును గమనించిన మహేష్ యాదవ్ వెంటనే విషయాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్ సహా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వరరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనితో పూర్వాపరాలు తెలుసుకున్న వారు సానుకూలంగా స్పందించి వారి లెటర్ హెడ్ ద్వారా రంగారెడ్డి జిల్లా డిఈఓ కి సమస్యలను వివరించి పాత పాఠశాలను తొలగించి ఒక్క సాఫ్ట్ వెర్ కంపెనీ వర్తుస కార్పొరేషన్ ద్వారా నూతన భావన, తరగతి గదులను పునర్నిర్మాణం చేసి ఆలాగే అప్ గ్రేడింగ్ 10వ తరగతి వరకు పెంచడంతో పేద మధ్య తరగతి ప్రజలకు లబ్ది జరుగుతుందని డిఈఓ కి లెటర్ ద్వారా వివరించడంతో వారు వెంటనే స్పందించి పాఠశాల పునర్నిర్మాణం కోసం విద్యాశాఖ అధికారి పూర్ణచంద్రరావు చేతుల మీదగా ఎన్ఓసి పర్మిషన్ లెటర్ ను బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ కి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రమణయ్య ,సురేష్ కురుమ , సత్యనారాయణ, కుమార్ ,శివ ముదిరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మానేరు నది వద్ద ఎట్టి పరిస్థితుల్లో ఇసుక తీయవద్దు

### రెండు సంవత్సరంలో హై లెవెల్ వంతెన నిర్మాణం పనులు పూర్తి చేయాలి...



- **ఏడు కోట్ల రూపాయలతో నూతనంగా రోడ్డు వేసేందుకు ప్రణాళికలు...**
- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...**

**పెద్దపల్లి (ఆకాంక్ష న్యూస్) :** మానేరు వాగు పై హై లెవెల్ వంతెన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే తో కలిసి శంకుస్థాపన చేసిన జిల్లా కలెక్టర్ నిర్దేశిత గడువు లోగా హై లెవెల్ వంతెన నిర్మాణం పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం ఓదెల మండలం లోని రూపు నారాయణపేట గ్రామం వద్ద మానేరు వాగు పై 80 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన హై లెవెల్ వంతెన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. మానేరు వాగు పై హై లెవెల్ వంతెన 80 కోట్లతో ప్రభుత్వం చేపట్టి పనులు ప్రారంభించిన సందర్భంగా స్థానిక ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వంతెన ప్రాముఖ్యత దృష్ట్యా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ గుత్తేదారులకు సూచించారు. వంతెన నిర్మాణ పనులను సంబంధిత ఈఈ రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, నిర్దేశిత గడువు లోగా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.940 మీటర్ల మేర బ్రిడ్జి నిర్మాణం, 2 కిలోమీటర్ల వరకు అప్రోచ్ రోడ్డు పనులు జరగనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అప్రోచ్ రోడ్డు నుంచి మెయిన్ రోడ్డు కు 3 కిలోమీటర్ల మేర గ్యాప్ ఉందని, ఇక్కడ కూడా రోడ్డు వేసేందుకు 7 కోట్ల రూపాయలతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసే లోపు సంబంధిత రోడ్డు సిద్ధం చేస్తామని అన్నారు. రోడ్డు విస్తరణ, అప్రోచ్ రోడ్డు నిర్మాణం పనులకు అవసరమైన భూమి త్వరగా సేకరించేందుకు స్థానిక రైతులు సహకరించాలని, ప్రజల సహకారం ఉంటే వేగవంతంగా పనులు పూర్తి చేయడానికి సాధ్యం అవుతుందని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ.. ఓదెల మండల ప్రజల చిరకాల ఆకాంక్ష రూపు నారాయణపేట వద్ద మానేరు నది పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రజా ప్రభుత్వం ప్రారంభించనుందని అన్నారు. 40 గ్రామాల ప్రజలకు ఈ వంతెన చాలా ఉపయోగ పడుతుందని, వరంగల్ వెళ్లేందుకు 20 కిలో మీటర్ల దూరం తగ్గిపోతుందని, అత్యంత ప్రాధాన్యత అంశంగా ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని పరిగణించాలని అన్నారు. ప్రజలకు లాభం జరుగుతుందో ఆలోచించి కలెక్టర్ అద్భుతం గా పని చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఓదెల ప్రాంతం చివరి ఆయకట్టు ప్రాంతమని, సాగు నీరు అందదని అన్నారు.ఇసుక రీచ్ లో నుంచి ఎట్టి పరిస్థితుల్లో ఇసుక తీసేందుకు అనుమతించవద్దని అన్నారు. రూపు నారాయణపేట రీచ్ తప్ప గతంలో మిగిలిన అన్ని రీచ్ లలో ఇసుక తీశారని, ఇసుక తీసిన చోట పొలాలు ఎండి పోయాయని మా దగ్గర ఎండి పోలేదని అన్నారు. ప్రజలలో చైతన్యం రావాలని, మన ప్రాంతం సాగునీరు త్రాగు నీటికి ఇబ్బందే లేకుండా ఉండాలంటే ఇసుక తీసుకుని వెళ్ళవద్దని అన్నారు.సన్న వడ్లకు వానాకాలంలో 1100 కోట్ల బోనస్ వేస్తే ఒక పెద్దపల్లి నియోజకవర్గానికి మాత్రమే 60 కోట్ల బోనస్ ప్రభుత్వం చెల్లించిందని, యాసంగి లో మరో 31 కోట్ల రూపాయలు త్వరలో జమ అవుతాయని అన్నారు. గతంలో దసరా వరకు వడ్ల పైసలు జమ కాకపోయేవని, నేడు 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు.ఈ సమావేశంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప,ఆర్.అండ్.బి ఈ. ఈ .భావ్ సింగ్, తహసిల్దార్ ధీరజ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 80 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిబోయే హై లెవల్ వంతెన శంకుస్థాపన

### నిర్దేశిత గడువు లోగా హై లెవెల్ వంతెన నిర్మాణం పనులు పూర్తి చేయాలి

**ఓదెల(ఆకాంక్ష న్యూస్) :** ఓదెల మండలంలోని రూపు నారాయణపేట గ్రామంలోని మానేరు వాగుపై హై లెవల్ వంతెన నిర్మాణానికి రూ. 80 కోట్ల రూపాయల నిధులతో జీవో విడుదల చేసిన నేపథ్యంలో తన పట్టుదలతో టెండర్ పూర్తి చేసుకున్న హై లెవల్ వంతెన నిర్మాణానికి ఎమ్మెల్యే విజయరామణారావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ ఓదెల మండల ప్రజల చిరకాల ఆకాంక్ష రూపు నారాయణపేట వద్ద మానేరు నది పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రజా ప్రభుత్వం ప్రారంభించనుందని అన్నారు. 40 గ్రామాల ప్రజలకు ఈ వంతెన చాలా ఉపయోగ పడుతుందని, వరంగల్ వెళ్లేందుకు 20 కిలో మీటర్ల దూరం తగ్గిపోతుందని, అత్యంత ప్రాధాన్యత అంశంగా ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని పరిగణించాలని అన్నారు. ప్రజలకు లాభం జరిగే విధంగా ఆలోచించి కలెక్టర్ అద్భుతంగా పని చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఎస్సాఆర్ఎస్ పి నీరు ఓదెల ప్రాంతం చివరి ఆయకట్టు కావడం వలన సాగు నీరు అందదని అన్నారు. ఇసుక రీచ్ లో నుంచి ఎట్టి పరిస్థితుల్లో ఇసుక తీసేందుకు అనుమతించవద్దని అన్నారు. రూపు నారాయణపేట రీచ్ తప్ప గతంలో మిగిలిన 11 రీచ్ లలో ఇసుక తీశారని, ఇసుక తీసిన చోట పొలాలు ఎండి పోయాయని మా దగ్గర ఎండి పోలేదని అన్నారు. ప్రజలలో చైతన్యం రావాలని, మన ప్రాంతం సాగునీరు త్రాగు నీటికి ఇబ్బంది లేకుండా ఉండాలంటే ఇసుక తీసుకుని వెళ్ళవద్దని అన్నారు.సన్న వడ్లకు వానాకాలంలో 1100 కోట్ల బోనస్ వేస్తే ఒక పెద్దపల్లి నియోజకవర్గానికి 60 కోట్ల బోనస్ ప్రభుత్వం చెల్లించిందని, యాసంగి లో



మరో 31 కోట్ల రూపాయలు త్వరలో జమ అవుతాయని అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం 2 సంవత్సరాలలో పూర్తి చేయాలన్నారు.బ్రిడ్జి నిర్మాణం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సమయం,రవాణా ఆదా అవుతుందన్నారు. ఈ ప్రాంత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయరామణా రావు,ప్రభుత్వ అధికారులు, రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులు,స్థానిక తహసీల్దార్ ఎంపీడీవోలు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు,సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ పంటకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే జీవిస్సార్...



**గణపురం మండలం,18 జూన్ 2025 :** ఈరోజు బుధవారం ఘనపూర్ మండలంలోని గణప సముద్రం సరస్సు నుండి ఖరీఫ్ పంటకు ఇరిగేషన్ అధికారులతో కలిసి నీటిని విడుదల చేసిన భూపాలపల్లి శాసన సభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రైతుల పొలాలకు నీరు వెళ్లేందుకు కాలువల్లో సిల్ట్ తీయించాము.రైతులు ముందస్తుగా వరి నాళ్లు పోసుకొని వరి పంటలను వేసుకోవాలని సూచించారు. నీటిని ముందస్తుగా విడుదల చేయడంతో గణపురం రైతులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

## ఒక్క ఏడాదిలోనే 21వేల కోట్ల రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది....

- పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం....
- రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి....
- డిసిసి బ్యాంక్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.....
- అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్
- బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచింది
- దేశ చరిత్రలో ఏకకాలంలో 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే
- కాంగ్రెస్ పాలనలో మహిళా స్వయం సహాయ సంఘాలకు రుణాలు – డీసీసీ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- డిసిసి బ్యాంకు నూతన బ్రాంచ్, గోదాంను ప్రారంభించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య గారు, ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు



**ఆకాంక్ష :** రైతు సంక్షేమమే ధ్యేయంగా ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే వ్యవసాయ రంగానికి 30వేల కోట్లు ఖర్చు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికే దక్కుతుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు అన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 2వేల మెట్రిక్ టన్నుల గోదాం, డీసిసి బ్యాంక్ ధర్మసాగర్ బ్రాంచ్ నూతన భవనం, కామన్ సర్వీస్ సెంటర్, గోదాం ప్రారంబోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కోపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు గారితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు, ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు శ్రేయస్సు కోసం పాటుపడుతున్న విషయాన్నీ రైతులు గుర్తించాలని కోరారు. ఒక్క ఏడాదిలోనే 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల పంట రుణాలను మాఫీ చేశామని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏ ఒక్క పేద కుటుంబం ఆకలితో ఉండకూడదు అని రేషన్ షాప్ ల ద్వారా ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని అన్నారు. సన్నాలు పండించే రైతులను ప్రోత్సహించాలని 500బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా ద్వారా ఇప్పటి వరకు 40లక్షల మంది రైతులకు 4వేల కోట్లు బ్యాంక్ ఖాతాలలో జమ అయ్యాయని రానున్న వారం రోజులలో 90లక్షల మంది రైతులకు 9వేల కోట్లు అందనున్నాయని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ మొతంగా 30వేల కోట్లు కేటాయించిందని వివరించారు. రైతులకు అండగా ఉంటూ రైతు సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది అనడానికి ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ప్రజలకు అవినీతి రహితమైన పాలన అందించడం, నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలు సహకరించాలని కోరారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో డీసిసి బ్యాంక్ సేవలను, పీఏసీఎస్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు మాట్లాడుతూ.....

అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తుంది అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. రైతులు ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయాన్ని పండుగ చేయ డానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందులో భాగంగా రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా, పంటల బీమా తదితర పథకాలతోయూ రైతన్నలను ఆదుకుంటుందన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో రైతులు రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడులు సాధించారని గుర్తు చేశారు. అంతేకాకుండా బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సహకార సంఘ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ రుణాలన్ని సెంట్రల్ బ్యాంక్ ద్వారా సహకార సంఘాలకు అందజేయడం జరుగుతుందన్నారు. సెంట్రల్ బ్యాంక్ కల్పించే బ్యాంకు సౌకర్యాలను సద్వినియోగపరుచుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలని అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. రైతులు, మహిళలు డీసీసీ బ్యాంకు సేవలను ఉపయోగించుకోవాలని ఎంపీ సూచించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ డీసివో సంజీవ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గుండ్రేడ్డి రాజేశ్వర్ రెడ్డి, వరంగల్ డీసిసిబి బ్యాంక్ సిఈవో వజీర్ సుల్తాన్, తహసీల్దార్ సదానందం, ఎంపీడివో అనిల్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కుమారస్వామి, ఏవో రాకేష్, పాలకవర్గ సభ్యులు, రైతులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# కాటారం మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సులపై ప్రజల స్పందన...



**కాటారం,(ఆకాంక్ష న్యూస్) :** భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులు ప్రజల్లో విశేష స్పందన పొందుతున్నాయి. కాటారం మండలంలోని రేగులగూడెం, పోతులవాయి, నల్లగుంట గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తుల వెల్లువ కొనసాగింది. ఈ కార్యక్రమాల్లో మొత్తం 412 దరఖాస్తులు అందాయి. రేగులగూడెం నుంచి 111, పోతులవాయి నుంచి 284, నల్లగుంట నుంచి 17 దరఖాస్తులు సమర్పించబడ్డాయి. ప్రతి గ్రామంలో భూ సమస్యల పరిష్కారానికి ప్రజలు భారీగా హాజరై సమస్యలను నమోదు చేయడం గమనార్హం. ఈ సందర్భంగా తహసీల్దార్ యం. నాగరాజు మాట్లాడుతూ, "ప్రతి దరఖాస్తును పరిశీలించి సాధ్యమైన సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని పేర్కొన్నారు. సదస్సుల్లో నాయబ్ తహసీల్దార్ మార్క రామ్ మోహన్ గౌడ్, భూ భారతి మండల కో-ఆర్డినేటర్ కొట్టె శ్రీహరి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అధికారుల సమన్వయంతో సమస్యలపై పరిశీలనలు జరిపి త్వరితగతిన పరిష్కారం దిశగా కృషి చేస్తామని అధికారులు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో భూ భారతి సదస్సులను నిర్వహిస్తున్నామని, భూ సమస్యలపై ఆందోళన చెందుతున్న వారు తప్పనిసరిగా హాజరై తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు కోరారు.

# (భారత కమ్యూనిస్ట్ పార్టీ) మహబూబాబాద్ జిల్లా మహాసభలకు అతిథిగ డి.ఎస్.ఎఫ్.ఐ జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్ గారికి ఆహ్వానం



**ఆకాంక్ష :** కురవి మండల కేంద్రంలో జులై 05,06 తేదీలలో జరిగే ఎర్రజెండా %జ్రూ×% పార్టీ మహాసభలకు రావాలని,ప్రజా ప్రదర్శన, బహిరంగ సభలో పాల్గొనాలని మహాసభలను జయప్రదం చేయాలని ఈరోజు కురవి మండల పార్టీ ఆఫీసులో డాక్టర్ వివేక్ గారిని ఆహ్వానించి మాట్లాడారు.......!! అనంతరం వామపక్ష భావజాలం, బహుజన సిద్ధాంతం కలిగి ప్రజాసేవ చేస్తున్న డాక్టర్ వివేక్ గారిని శాల్వతో సత్కరించిన %జ్రూ×% పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి గారు %డ% కురవి మండల కమిటీ నాయకులు........!! వామపక్ష భావజాలం,బహుజన సిద్ధాంతం తో భవిష్యత్తులో కలిసి ప్రజా పోరాటాలు నిర్వహించాలని డాక్టర్ వివేక్ గారిని %జ్రూ×% శ్రేణులు కోరారు – సానుకూలంగా స్పందించి కలిసి పని చేద్దామని డాక్టర్ వివేక్ గారు తెలిపారు. డాక్టర్ వివేక్ గారి వెంట %హాన్రూా% రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్, %ణూఖీ×% రాష్ట్ర నాయకులు శాంతి కుమార్, సాయి కుమార్, గుగులోతు సూర్య ప్రకాష్,శివ వర్మ,దేవేందర్,దీపక్, మహేందర్ తదితరులు ఉన్నారు.....

# పిల్లలతో కలిసి భోజనం చేసిన మాజీ కౌన్సిలర్ మడికొండ



**ఆకాంక్ష :** పరకాల పట్టణంలోని దారులు ఉలూమ్ రజాయే ముస్తఫా ఎడ్యుకేషనల్ సొసైటీలో పిల్లలతో కలిసి భోజనం చేసిన మాజీ కౌన్సిలర్ మడికొండ. సంపత్ కుమార్. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మౌలానా నసీం అక్బర్, మజీద్ గురువు మౌలానా ఇమామ్ ఉద్దీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లాలలో భారీ ఎన్కౌంటర్ ముగ్గురు మావోయిస్టుల అగ్ర నేతల మృతి







**ఆకాంక్ష :** ఏపీలోని అల్లూరు జిల్లా మారేడుమిల్లి అడవుల్లో బుధవారం తెల్లవారు జామున భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలు మావో యిస్టుల మధ్య జరిగిన కాల్పుల్లో మావోయిస్టులకు భారీ నష్టం జరిగింది. మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు ఉదయ్ అలియాస్ గాజర్ల రవి జోనల్ కమిటీ సభ్యురాలు అరుణ , అంజు మృతి చెందారు. . ఎన్‌కౌంటర్ ఘటనాస్థలి నుంచి మా వోయిస్టులు పరారయ్యారు. మరి కొంతమంది మావోయిస్టులు ఉన్నట్టు సమాచారం .భూపాలపల్లి జిల్లా టేకు మట్ల మండలం వెలిశాల గ్రామా నికి చెందిన గాజుల రవి అలియాస్ ఉదయ్ 40 సంవత్సరాల ఉద్యమ ప్రస్థానం ముగిసింది., అప్పటి రాజ శేఖర్ రెడ్డి ప్రభుత్వంతో జరిగిన చర్చల ప్రతినిధిలో గాజర్ల రవి ఒకరు. సెంట్రల్ కమిటీ సభ్యుడిగా ఏవోబీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్నారు. గాజర్ల రవి పై 25 లక్షల రివార్డు ఉంది గాజుల రవి మృతితో టేకుమట్ల మండలం వెలిశాలలో విషాదఛా యలు అలముకున్నాయి.

# రేషన్ కార్డుదారులకు బ్యాడ్‌న్యూస్..



**తెలంగాణ :** తెలంగాణ ప్రభుత్వం 2.03 లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసింది. అయితే.. రేషన్ షాపుల్లో కొత్త కార్డుదారులకు ప్రస్తుతం బియ్యం అందడం లేదు. మే 20వ తేదీకి ముందు మంజూరైన వారికి మాత్రమే జూన్ బియ్యం లభిస్తుంది. మిగతా వారు సెప్టెంబర్ నుంచి అందుకుంటారు. ప్రభుత్వం మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తోంది. ఇప్పటివరకు 62 శాతం పంపిణీ పూర్తయింది. జూన్ 30 నాటికి పూర్తి చేస్తారు. కొత్త కార్డుల జారీ నిరంతరం కొనసాగుతుంది. ఈ జాప్యం వల్ల లబ్ధిదారులు నిరాశలో ఉన్నారు. స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 2.03 లక్షల కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసింది. ఇది దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ఎంతో మంది నిరుపేదల ఆశలను చిగురింపజేసింది. అయితే.. ఈ కొత్త కార్డుదారులలో చాలా మందికి రేషన్ షాపుల వద్ద నిరాశ ఎదురవుతోంది. వారికి ప్రస్తుతం బియ్యం కేటాయించబడలేదని రేషన్ డీలర్లు చెబుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో ఒకటైన ఆహార భద్రత హామీని నెరవేర్చడంలో ఈ ప్రారంభ దశలో ఎదురవుతున్న గందరగోళం ప్రజల్లో అయోమయాన్ని సృష్టిస్తోంది. కొత్త రేషన్ కార్డుల మంజూరు నిరంతరం కొనసాగే ప్రక్రియ అని ప్రభుత్వం స్పష్టం చేసినప్పటికీ.. ప్రయోజనాల అమలు తీరుపై స్పష్టత లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది.

### బియ్యం పంపిణీలో నిబంధనలు..

ప్రభుత్వం విధించిన నిబంధనల ప్రకారం.. మే 20వ తేదీ నాటికి మంజూరైన రేషన్ కార్డులకు మాత్రమే జూన్ నెల బియ్యాన్ని కేటాయించారు. అంటే.. మే 20 తర్వాత కొత్త రేషన్ కార్డులు పొందినవారు సెప్టెంబర్ నెల నుంచి మాత్రమే బియ్యం అందుకునే పరిస్థితి ఏర్పడింది. ఈ మూడు నెలల జాప్యం కొత్త కార్డుదారుల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తోంది. ఆహార భద్రత కార్డు అనేది కేవలం బియ్యం కోసమే కాకుండా.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి వంటి అనేక ఇతర సంక్షేమ పథకాలకు ముఖ్యమైన అర్హత ప్రమాణంగా (తెల్ల రేషన్ కార్డు) నిలుస్తుంది. కాబట్టి.. ఈ కార్డులు అందినప్పటికీ, బియ్యం పంపిణీలో ఆలస్యం వారి ఇతర ప్రయోజనాలపై కూడా ప్రభావం చూపుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తోంది. వానాకాలం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన బియ్యాన్ని కలిపి ఇస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 91.83 లక్షల రేషన్ కార్డుదారులకు 17,349 రేషన్ షాపుల ద్వారా నిత్యం సగటున 15 లక్షల లావాదేవీలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 1.81 కోట్ల లావాదేవీలు పూర్తి చేసి, 56.40 లక్షల కుటుంబాలకు రేషన్ పంపిణీని పూర్తి చేశారు. అంటే.. మొత్తం లబ్ధిదారులలో 62 శాతం మందికి రేషన్ పంపిణీ పూర్తయింది. మిగిలిన 38 శాతం మందికి జూన్ 30 నాటికి బియ్యం పంపిణీ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కొత్త రేషన్ కార్డుల జారీ అనేది నిరంతరం కొనసాగే ప్రక్రియ అని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనికి ఎలాంటి గడువు లేదని ప్రకటించింది. ఇటీవల మంజూరు చేసిన 2.03 లక్షల కార్డులతో పాటు, రాబోయే రోజుల్లో మరికొంత మంది అర్హులకు కూడా కార్డులు మంజూరు చేయనున్నట్లు తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డు వస్తుందని హామీ ఇచ్చింది. అయితే.. ఈ ప్రక్రియలో పారదర్శకత, కాలపరిమితితో కూడిన స్పష్టత అవసరం. ఆహార భద్రత అనేది పేదల జీవనోపాధికి అత్యంత కీలకం. బియ్యం పంపిణీలో ఎదురవుతున్న ఈ జాప్యం, కొత్త కార్డుదారుల పట్ల స్పష్టమైన సమాచారం లేకపోవడం ప్రభుత్వపై విశ్వాసాన్ని దెబ్బతీసే అవకాశం ఉంది. ప్రభుత్వం తక్షణమే ఈ సమస్యపై దృష్టి సారించి, కొత్త కార్డుదారులకు ఎప్పటి నుంచి బియ్యం అందుతుందనే దానిపై కచ్చితమైన ప్రకటన చేయాలి. అంతేకాకుండా.. బియ్యం పంపిణీకి సంబంధించిన సాంకేతిక లోపాలను సరిదిద్ది, ప్రతి అర్హులు సకాలంలో ప్రయోజనం పొందేలా చూడాలి.



# పల్లె పోగు సరోజిని కుటుంబ సభ్యులకు ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శ



వీరులపాడు, ఆకాంక్ష : చౌటపల్లి గ్రామం నందు బుధవారం నాడు పల్లె పోగు సరోజిది పెద్దకర్మ కార్యక్రమమునకు కూటమి నేతలతో కలిసి హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య . ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# మంత్రి నారా లోకేష్ తో పాటు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ను కలిసిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)....



న్యూఢిల్లీ, ఆకాంక్ష : భారత ఉపరాష్ట్రప్రతి జగదీప్ ధన్కర్ ను ఢిల్లీలోని ఆయన నివాసంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తో కలిసి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ను మంత్రి నారా లోకేష్ శాలువాతో సత్కరించి...226 రోజులపాటు 3,132 కి.మీ.ల మేర తాను చేసిన పాదయాత్రలో ఎదురైన అనుభవాలను కళ్లకుకడుతూ రూపొందించిన యువగళం పుస్తకాన్ని అందజేశారు. పాదయాత్ర ద్వారా ఎపి ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్ ను ఉపరాష్ట్రపతి ధన్కర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు లావు కృష్ణదేవరాయలు, మాగుంట శ్రీనివాసుల రెడ్డి, సానా సతీష్ బాబు, బైరెడ్డి శబరి పాల్గొన్నారు.

# మానవీయ కోణంలో కొల్లేరు సమస్యకు పరిష్కారం చూపండి....





ఏలూరు, ఆకాంక్ష : దీర్ఘకాలికంగా నెలకొన్న కొల్లేరు సమస్యకు మానవీయ కోణంలో శాశ్వత పరిష్కారం చూపించాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర కమిటీకి విజ్ఞప్తి చేశారు. కొల్లేరు సమస్యను అధ్యయనం చేసేందుకు మూడు రోజుల పర్యటనలో భాగంగా ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో బుధవారం వినతులు స్వీకరించిన సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీకి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన కార్యాలయం ప్రతినిధుల ద్వారా సమగ్ర నివేదిక సమర్పించారు. కొల్లేరు ప్రాంత వాసులు తమ జీవనోపాధి కొరకు వారి కోరిక మేరకు జిరాయితి, డి. ఫామ్ పట్టా, మత్స్యకారుల సొసైటీ భూములు, గ్రామాల్లో మంచినీటి చెరువులు, పశువుల చెరువులు, నివేశన స్థలాలు, స్మశాన వాటికలు, ఆటస్థలాలు, ఆసుపత్రులు, ప్రభుత్వ పాఠశాలలు, ఇతర సామాజిక అవసరాలకు సంబంధించిన భూములను పక్షుల అభయారణ్యం నుంచి తొలగించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన నివేదికలో కోరారు. కొల్లేరు ప్రాంత వాసులు, రైతుల మనోభావాలను గౌరవిస్తూ వారికి తగిన న్యాయం చేయాలని తన నివేదిక ద్వారా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విన్నవించారు.

# దమ్మున్న నేత చంద్రబాబు నాయుడు...గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ, ఆకాంక్ష : దమ్మున్న నేత చంద్రబాబు నాయుడుని వైకాపా నేతలు సంక్షేమ పథకాలు అమలు చేయలేదని విమర్శిస్తున్న తల్లికి వందనం ప్రతి బిడ్డకు అమలు చేసి సత్తా చాటిన నేత చంద్రబాబు నాయుడు అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు స్థానిక ప్రజా వేదికలో మంగళవారం రాత్రి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ఊరికి పోయేలా చేసిన జగన్ పేద విద్యార్థుల భవిత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి బిడ్డకు నగదు ఇస్తే ఓర్వలేక విమర్శలు చేస్తున్నారన్నారు. అమ్మ ఒడి పేరుతో కేవలం ఇంట్లో ఒక్క బిడ్డకు మాత్రమే నగదు ఇచ్చిన జగన్ చంద్రన్న ప్రతి బిడ్డకు ఇవ్వడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. చంద్రబాబు సూపర్ సిక్స్ పేరుతో ప్రకటించిన ప్రతి పథకాన్ని అమలు చేస్తారని వెనుదిరిగే ప్రసక్తే లేదన్నారు పెన్షన్ ఇప్పటికే పెంచారని త్వరలో రైతు భరోసా, స్త్రీలకు ఆగస్టు 15 కు ఉచిత బస్సు, ఇస్తారని తెలిపారు. జగన్ బటన్ నొక్కితే కొందరికి మాత్రమే లబ్ధి చేకూరేదని కానీ చంద్రబాబు బటన్ నొక్కితే ప్రతి బిడ్డకు తల్లికి వందనం పడుతుందని స్పష్టం చేశారు. నియోజకవర్గం పరిశీలకురాలు. ఎలగాల నూకానమ్మ యాదవ్ మాట్లాడుతూ దూర దృష్టి గల నేత అని పేదల బిడ్డలందరూ చదువుకోవాలని ఓ ఇంట్లో 12 మంది బిడ్డలు ఉన్న వారందరికీ తల్లికి వందన వేసిన ఘనుడు అన్నారు చంద్రబాబు అభివృద్ధి సంక్షేమం ఉపాధిలకు ప్రాధాన్యస్తూ రాష్ట్ర భవిష్యత్తు కోసం శ్రమిస్తున్నారు. గుడివాడ నియోజకవర్గ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ తల్లికి వందనం అందరికీ రావడంతో వైకాపా నేతల భవితకు తూట్లు పడ్డాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దిండ్యాల రాంబాబు రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు వాసే, మురళి, నందివాడ మండలం అధ్యక్షులు సన్యాసిరావు, తెదేపా నాయకులు లింగం ప్రసాద్, జనసేన నాయకుడు సందు పవన్ తదితరులు పాల్గొన్నారు.


# డ్వాక్రా మహిళలు మత్స్య పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి:ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

## చిట్టూర్పులో కొరమేను చేపల సాగు ప్రారంభించిన అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



ఘంటసాల, ఆకాంక్ష : డ్వాక్రా మహిళలు మత్స్య పారిశ్రామికవేత్తలుగా ఎదిగే అవకాశం సద్వినియోగం చేసుకోవాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం ఘంటసాల మండలం చిట్టూర్పు శివారు చాట్రగడ్డ వాని ఎస్సీ కాలనీలో డ్వాక్రా మహిళ కొడాలి వెంకటలక్ష్మి నూతనంగా ఏర్పాటు చేసిన కొరమేను చేపల ఉత్పత్తి ప్లాంటును ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. రాంకి ఫౌండేషన్ సీఎస్ఆర్ మేనేజర్ చాట్రగడ్డ మహేంద్రబాబు విజ్ఞప్తి మేరకు ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఎంవీ రామిరెడ్డి తమ సంస్థ సీఎస్ఆర్ నిధులు రూ. 4,41,000లతో ఉదయ్ ఆక్వా కనెక్ట్ సంస్థ సాంకేతిక సహకారంతో ఈ ప్లాంట్ ఏర్పాటు చేశారు. నిరుపేద ఎస్సీ డ్వాక్రా మహిళలను మత్స్య పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించేందుకు రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్య రంగంతోనే రాష్ట్రం మొదటి స్థానంలో నిలుస్తోందన్నారు. గ్రామీణ ప్రాంత రైతులు, డ్వాక్రా మహిళలు కేవలం పది – పదిహేను సెంట్లలో ఏర్పాటు చేసుకునేందుకు అనువుగా ఉన్న ఈ సర్కులేటరీ ఆక్వా కల్చర్ సిస్టం ద్వారా కొరమేను చేప సాగు ద్వారా ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. కొరమేను చేపలు ఏడాది పొడవునా మార్కెట్లో అందుబాటులో ఉండేలా ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో నూతన విధానాలతో ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్న నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. రాంకీ ఫౌండేషన్ అధ్యక్షులు ఎంవీ రామిరెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా చినముత్తేవిలో చిట్టూరి కస్తూరిబాయ్, చిట్టూర్పులో కొడాలి వెంకటలక్ష్మిలకు కొరమేను ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటుకు రూ. 4,41,000లు చొప్పున ఆర్థిక సహకారం అందించినట్లు తెలిపారు. ఈ ప్లాంట్ ద్వారా లభించే ఉపాధి, లాభాలను డ్వాక్రా మహిళలు పరిశీలించి డ్వాక్రా రుణాలను ఈ తరహా ప్లాంట్ల ఏర్పాటుకు వినియోగించి ఆర్థిక ప్రగతి సాధించాలని పిలుపునిచ్చారు. ఉదయ్ ఆక్వా కనెక్ట్స్ ఎండీ ఉదయ్ కిషన్ మాట్లాడుతూ కొరమేను సాగు చేపట్టే ఆసక్తి ఉన్న వారికి తమ సంస్థ అందించే సహకారం, మార్కెట్ అవకాశాలు వివరించారు. ముందుగా చిట్టూర్పులో పట్టాభి మెమోరియల్ సహకారంతో పుట్ట గొడుగుల ఉత్పత్తి శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టాభి మెమోరియల్ ప్రతినిధి డాక్టర్ స్వర్ణశ్రీ, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షులు దాసరి సతీష్ బాబు, డీ.ఆర్.డీ.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ హరహరనాథ్, ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), రాంకీ ఫౌండేషన్ సీఎస్ఆర్ మేనేజర్ చాట్రగడ్డ మహేంద్రబాబు, టీడీపీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు దిరిశం వెంకట్రావ్, నాయకులు గుత్తికొండ వరప్రసాద్, సుగ్గన పవన్ కుమార్, పాటిబండ్ల నరేష్, చాట్రగడ్డ నాంచారయ్య, ఏపీఎం టీ.శ్రీనివాసరావు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# రైతులకు 50 శాతం రాయితీపై అందిస్తున్న వ్యవసాయ యంత్ర పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి:జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ







మచిలీపట్నం, ఆకాంక్ష : రాష్ట్ర ప్రభుత్వం చిన్న సన్నకారు రైతులకు 50 శాతం రాయితీపై అందిస్తున్న వ్యవసాయ యంత్ర పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రైతులకు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 1,021 మంది రైతులకు 4.10 కోట్ల రూపాయల విలువచేసే యంత్ర పరికరాలకు సంబంధించి 1.90 కోట్ల రూపాయల రాయితీ జంబో చెక్కును రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ కూలీలు పొలం పనులకు రావడం చాలా కష్టంగా ఉన్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకం వలన రైతులకు ఎంతగానో మేలు జరుగుతుందన్నారు. ఈ పథకం కింద ట్రాక్టర్ తో నడిచే యంత్ర పరికరాలు, రోటవేటర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, ట్రాక్టర్ ఫూమ్ స్ప్రేయర్లు, పవర్ వీడర్లు, బ్రష్ కట్టర్లు, పవర్ టిల్లర్లు వంటి వ్యవసాయ యంత్ర పరికరాలను 50 శాతం రాయితీ తో అందజేస్తుందన్నారు. రైతులకు సాగు చేయడానికి అయ్యే పెట్టుబడిలో అధిక భాగం కూలీలకే ఖర్చు అవుతుందన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా వారికి ఖర్చు తగ్గుతుందన్నారు. ముందస్తు రాయితీపై పనిముట్లను ఆగ్రోస్ సంస్థ ద్వారా సరఫరా చేస్తున్నామన్నారు. నిబంధనల మేరకు నమోదు చేయబడ్డ యంత్రాలను సరఫరా చేస్తున్నామన్నారు. కర్షక్ పోర్టల్ ద్వారా లబ్ధిదారులను సాంకేతికంగా ప్రభుత్వ డేటా లను వినియోగించి పారదర్శకంగా గుర్తించి అమలు చేస్తున్నామన్నారు. గత ఐదు సంవత్సరాలలో రాయితీ పై పనిముట్లు పొందని రైతులకు మాత్రమే అర్హత ఉందన్నారు. వ్యవసాయ పరికరాలను ఎప్పుడూ లేనంతగా రైతులకు రైతు సేవ కేంద్రాల దగ్గరే అందించడం జరుగుతుందన్నారు. గ్రామమంతా ఒక యంత్ర పరికరం కాకుండా ఒక్క కుటుంబానికి ఒక యంత్రం పరికరం తీసుకుంటే వ్యవసాయం సులభతరం అవుతుంద న్నారు. తమ పొలంలో పని పూర్తయ్యాక ఇతర రైతులకు కూడా అద్దెకు ఇచ్చుకోవచ్చన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు ఆ దిశగా రైతులకు అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్ రావు, ఏడి మణిధర్, ఏవోలు రామకుమార్ , హారిక పలువురు రైతులు పాల్గొన్నారు.

# యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ బహదూర్ కుమారులను పరామర్శించిన ప్రముఖులు



చిలీపట్నం, ఆకాంక్ష : ఇటీవల కాలం చేసిన చల్లపల్లి రాజా కుమారులు మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీమంతు రాజా యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ బహదూర్ కుమారులను శివగంగ టెంపుల్ వద్ద గల వారి గెస్ట్ హౌస్ కి వద్ద మాజీ రాజ్యసభ సభ్యులు యలమంచిలి శివాజీ మరియు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకల నారాయణరావు సోదరులు రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి కొనకల జగన్నాథరావు బుల్లయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చల్లపల్లి రాజా సమయంలో ఉమ్మడి కృష్ణాజిల్లా ఎంతో సస్యశ్యామలంగా ఉండేదని ఆ రోజుల్లో విద్య కోసం చల్లపల్లి రాజా ఎంతో కృషి చేశారని రాజ కోట లో ఎప్పుడు నిత్య అన్నదానంగా ఉండేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా వారి యొక్క వారసత్వాన్ని వారి కుమారులు శ్రీమంతు రాజా యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ కొనసాగిస్తూ ఈయన 1967-71సంవత్సరంలో పార్లమెంటుకి 4వ లోక్ సభ సభ్యులుగా ఎన్నికయ్యారని తెలిపారు. అంకినీడు ప్రసాద్ బహదూర్ సమయంలో కూడా విద్యకు ప్రాధాన్యతనిస్తూ పేద బడుగు విద్యార్థులను ప్రోత్సహించారు. అదేవిధంగా షుగర్ ఫ్యాక్టరీ నిర్మించి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించారు, 1980 సంవత్సరంలో జనతా పార్టీ లో క్రియాశీలకంగా పనిచేసారు. రాష్ట్ర రాజకీయాలలో ఉన్నటువంటి అనేక రాజకీయ ప్రముఖుల అందరు వీరితో సంబంధాలు కలిగి ఉన్నారని తెలిపారు. ఈవిధంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కృషి చేసిన అంకినీడు ప్రసాద్ మృతికి సంతాపం తెలియచేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామ్ మోహన్ రావు, క్లస్టర్ ఇంచార్జి పిప్పళ్ళ కాంత రావు , 31వ డివిజన్ ఇంచార్జి సనాక్ నాగులు,37వ డివిజన్ ఇంచార్జి రాయపూడి ప్రసాద్ (చిన్ని), నీటి సంఘం అధ్యక్షులు వీరవల్లి సాంబశివరావు, బొర్రా నాగరాజు, కొనకళ్ళ నవీన్, రాయన శివ, కాగిత సాయి, చిల్లిముంత ఆంజనేయులు, బెల్లంకొండ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# పలుకుబడి ఉంటే సరిపోతుందా..? చంద్రబాబుకు రేవంత్ రెడ్డి వార్నింగ్..





**తెలంగాణ ఆకాంక్ష :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు గోదావరి జలాల వివాదంపై గట్టి హెచ్చరికలు జారీ చేశారు. బనకచర్ల లింక్ ప్రాజెక్టును అడ్డుకుంటామని.. తెలంగాణ హక్కులను హరిస్తే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. 968 టీఎంసీల గోదావరి నీటి వినియోగానికి మొదట అనుమతించాలని డిమాండ్ చేశారు. కృష్ణా బేసిన్‌లో 500 టీఎంసీలకు, గోదావరిలో 1000 టీఎంసీలకు ఎన్.ఓ.సి. ఇస్తేనే బనకచర్లకు అభ్యంతరం లేదన్నారు. కేసీఆర్ గతంలో తెలంగాణకు అన్యాయం చేశారని ఆరోపించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు గోదావరి జలాల వివాదంపై గట్టి హెచ్చరిక జారీ చేశారు. 'ప్రధానమంత్రి మోడీ మీరు చెబితే వినవచ్చు, కానీ మా తెలంగాణ ప్రయోజనాలను వదులుకోం. మా హక్కులు హరిస్తే న్యాయస్థానాలను ఆశ్రయిస్తాం" అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఏపీ ప్రతిపాదించిన బనకచర్ల లింక్ ప్రాజెక్టు నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఈ ప్రాజెక్టును ఎలా అడ్డుకోవాలో తమకు తెలుసని, తమ హక్కుల కోసం ఎక్కడా రాజీపడబోమని సీఎం ధీమా వ్యక్తంచేశారు. ఇది ఇరు రాష్ట్రాల మధ్య జల వివాదాలను మరోసారి ప్రజల దృష్టికి తీసుకువచ్చింది.

### తెలంగాణ వాటా.. ఏపీ ప్రాజెక్టుపై అభ్యంతరాలు..

'నిధులు లేవు, నీళ్లు కూడా ఆగుత లేవు... నీళ్లు కిందకి పోతే చంద్రబాబు ఎత్తుకు పోతున్నాడు' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. బనకచర్ల ప్రాజెక్టును ఉద్దేశించి చేసిన ఈ వ్యాఖ్యలు.. గోదావరి జలాలపై తెలంగాణకు ఉన్న హక్కులను స్పష్టం చేశాయి. తెలంగాణకు గోదావరిలో హక్కుగా ఉన్న 968 టీఎంసీల నీటి వినియోగానికి మొదట అనుమతించాలని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రంలో తనకున్న పలుకుబడితో అన్ని ప్రాజెక్టులకు అనుమతులు వస్తాయని భావిస్తున్నది భ్రమే అవుతుందని, తమ ప్రాజెక్టుల్లో నీళ్లు లేకుండా మిగులు జలాలు ఉన్నాయంటున్న వాదనను తెలంగాణ అంగీకరించబోదని సీఎం స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరిలో 3,000 టీఎంసీల మిగులు జలాలు ఉన్నాయని వాదిస్తున్నప్పటికీ, మొదట తెలంగాణ తన వాటాను వినియోగించుకునేందుకు క్లియరెన్స్ ఇవ్వాలని రేవంత్‌రెడ్డి సూచించారు. 'మేం మా వాటాను వాడుకున్నాక, మీ నీరును మీరు వాడుకోండి' అని ఆయన సూటిగా చెప్పారు. తెలంగాణ ప్రయోజనాల కోసం ఎవరితోనైనా కొట్లాడతామని.. ఇప్పటికే తమ హక్కులను కాపాడుకోవడం కోసం రాజ్యాంగ బద్ధ సంస్థలకు ఫిర్యాదు చేస్తున్నామని.. అయినా మాకు అన్యాయం జరిగితే.. న్యాయస్థానాలను సైతం ఆశ్రయించడానికి కూడా వెనుకాడబోమని ముఖ్యమంత్రి తేల్చిచెప్పారు. కృష్ణా బేసిన్‌లో 500 టీఎంసీలకు, గోదావరి బేసిన్‌లో 1000 టీఎంసీలకు ఎన్.ఓ.సి. ఇస్తే బనకచర్లకు ఎలాంటి అభ్యంతరాలు చెప్పబోమని రేవంత్‌రెడ్డి షరతు విధించారు. ఇది తెలంగాణ నదీ జలాల వినియోగానికి సంబంధించిన సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపాలని కోరుతుంది. గత పదేళ్లలో కృష్ణా జలాల్లో కేటాయించిన 299 టీఎంసీలను ఏనాడైనా వాడుకున్నారా అని కేసీఆర్‌ను ప్రశ్నిస్తూ, గత పాలనలో తెలంగాణకు అన్యాయం జరిగిందని విమర్శించారు. ఐదు నెలలుగా తెలంగాణ అభ్యంతరాలతోనే బనకచర్ల అనుమతిపై కేంద్రం పునరాలోచనలో పడిందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. నదీ జలాల పంపిణీ అనేది రెండు రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలకు, ప్రజల జీవనోపాధికి సంబంధించిన అత్యంత కీలకమైన అంశం కాబట్టి.. ఈ వివాదం తెలంగాణ రాజకీయాల్లోనూ, ఇరు రాష్ట్రాల మధ్య సంబంధాల్లోనూ ప్రధాన భూమిక పోషిస్తుంది.

# ప్రతీ మహిళకు రెండు చీరలు, జూన్ 30 నాటికి 50 శాతం వరకు

**తెలంగాణ :** తెలంగాణ ప్రభుత్వం ఆగస్టు 15న ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేయనుంది. సిరిసిల్ల నేతన్నలు జూన్ నెలాఖరుకు 50 శాతం ఉత్పత్తి పూర్తి చేయాలని శైలజారామయ్యర్ ఆదేశించారు. చేనేత కార్మికులకు ఏడాది పొడవునా ఉపాధి లభించేలా ఈ పథకం ఉద్దేశించబడింది. ప్రభుత్వం 9 కోట్ల మీటర్ల బట్టకు ఆర్డర్ ఇచ్చింది. గత బతుకమ్మ చీరల రూ.280 కోట్ల బకాయిలు చెల్లించారు. రూ.50 కోట్లతో యారన్ బ్యాంక్ ఏర్పాటు చేశారు. పాఠశాల, అంగన్‌వాడీ యూనిఫాం ఆర్డర్లు కూడా అందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ' ఇందిరా మహిళా శక్తి చీరలు ' పంపిణీ ఆగస్టు 15 నాటికి పూర్తి చేసేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఈ బృహత్తర కార్యక్రమానికి కేంద్రంగా నిలుస్తున్న సిరిసిల్ల నేతన్నలకు కీలక ఉత్పత్తి లక్ష్యాలను నిర్దేశించారు. జూన్ నెలాఖరు నాటికి 50 శాతం చీరల ఉత్పత్తిని పూర్తి చేయాలని చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్ ఆదేశించారు. ఈ పథకం రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులకు గౌరవాన్ని.. చేనేత కార్మికులకు ఏడాది పొడవునా స్థిరమైన ఉపాధిని కల్పించే మహత్తర లక్ష్యంతో రూపొందించబడింది. చేనేత కార్మికులకు సంవత్సరం పొడవునా పని భద్రత కల్పించాలనే సమున్నత ఉద్దేశంతో ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులకు రెండు చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించింది. 'ఇందిరా మహిళా శక్తి' కింద ప్రభుత్వం ఇచ్చిన ఈ ఆర్డర్ తెలంగాణ చేనేత రంగానికి ఒక గొప్ప వరం. ఏడాదికి ఏకంగా 9 కోట్ల మీటర్ల వస్త్ర ఉత్పత్తిని సాధించాల్సి ఉంది. ఇది సిరిసిల్ల, ఇతర చేనేత కేంద్రాలకు అపారమైన పని అవకాశాలను సృష్టిస్తుంది. ఈ ఆర్డర్‌ను వేగవంతం చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్ స్పష్టం చేశారు. ప్రతి సొసైటీకి కేటాయించిన లక్ష్యంలో 50 శాతాన్ని ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, లేనిపక్షంలో సంబంధిత సొసైటీకి కేటాయించిన ఆర్డర్‌ను రద్దు చేయాల్సి వస్తుందని ఆమె గట్టి హెచ్చరిక జారీ చేశారు. ఇది పనుల్లో వేగం, నాణ్యతను పెంచేందుకు ఉద్దేశించిన చర్య. సిరిసిల్లలో పంపిణీ పనులను పరిశీలించడానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి శైలజారామయ్యర్ సందర్శించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లో మ్యాక్స్ సంఘాల సభ్యులు, ఆసాములతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని వారు పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వం నుంచి రావాల్సిన బతుకమ్మ చీరలకు సంబంధించిన రూ.280 కోట్ల బకాయిలను ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటికే చెల్లించి, తమ నిబద్ధతను చాటుకుంది. నేతన్నలకు నిరంతరం పని కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. చేనేత కార్మికులకు అవసరమైన ముడిసరుకును సకాలంలో అందించేందుకు రూ.50 కోట్లతో యారన్ బ్యాంక్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామయ్యర్ తెలియజేశారు. ఇది నేరుగా నేతన్నలకు ప్రయోజనం చేకూరుస్తుంది.. మధ్యవర్తుల దోపిడీని తగ్గిస్తుంది. అంతేకాకుండా.. పాఠశాల, అంగన్‌వాడీలకు సంబంధించిన యూనిఫాం వస్త్రాల ఆర్డర్‌లను కూడా చేనేత రంగానికి అప్పగించారు. భవిష్యత్తులో దేవాదాయ శాఖ నుంచి కూడా మరో పెద్ద ఆర్డర్ వస్తుందని ఆమె ప్రకటించారు. ఈ బహుముఖ విధానం చేనేత రంగాన్ని దీర్ఘకాలికంగా బలోపేతం చేస్తుంది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. 'ఇందిరా మహిళా శక్తి' ఆర్డర్ ద్వారా కార్మికులకు కనీసం 8 నెలల పాటు ఉపాధి లభిస్తుందని, మిగిలిన 4 నెలలకు కూడా పని కల్పించేందుకు మరిన్ని ఆర్డర్లు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇది చేనేత కార్మికులకు ఆర్థిక భద్రత కల్పిస్తుంది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, చేనేత, జౌళి శాఖ ఏడీ రాఘవరావు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ చేనేత కళను పరిరక్షించడంలో, కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది.

# సెల్‌ఫోన్ సమర్పించాలన్న ఏసీబీ నోటీసులకు కేటీఆర్ రిప్లై

**ఆకాంక్ష :** ఫార్ములా-ఈ రేస్ కేసులో మొబైల్ ఫోన్ సమర్పించాలని కోరుతూ %ూజదీ% జారీ చేసిన నోటీసులపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ అంశంపై ఆయన స్పందిస్తూ.. ఏసీబీ అధికారుల తీరు రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, వ్యక్తిగత గోప్యతను ఉల్లంఘిస్తుందని %ఖ=% తన లేఖలో స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు కూడా ఇలాంటి కేసులలో అదే విషయాన్ని పేర్కొందని ఏసీబీకి రాసిన లేఖలో రాసుకొచ్చారు. తెలంగాణలో గత కొన్ని రోజులుగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన ఫార్ములా ఈ కారు రేసు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి విచారణకు రావాలని ఇటీవలే మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు ఏసీబీ అధికారుల ఎదుట కేటీఆర్ హాజరుకాగా ఏసీబీ ఆయనను 8గంటల పాటు ప్రశ్నించింది. అయితే ఈ విచారణ సందర్భంగా అధికారులు కేటీఆర్ ఫోన్ పరిశీలించాలని అడగ్గా ఆయన.. ఫోన్ తీసుకురాలేదని చెప్పినట్టు తెలుస్తోంది. దీంతో ఫార్ములా ఈ- కారు రేసు సమయంలో 2021 %-% 24 మధ్య వాడిన మొబైల్‌ను ఈ నెల 18లోపు సబ్మిట్ చేయాలని ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ఆదేశించినట్లు తెలుస్తోంది. అయితే ఇదే అంశంపై ఏసీబీ అధికారులకు సమాధానం ఇస్తూ కేటీఆర్ తాజాగా ఓ లేఖ రాశారు. విచారణ తర్వాత ఏసీబీ అధికారులు తాను నవంబర్ 1, 2021, డిసెంబర్ 1, 2023 మధ్య ఉపయోగించిన మొబైల్ ఫోన్‌తో పాటు, ల్యాప్‌టాప్, టాబ్లెట్, ఐప్యాడ్ మొదలైన ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను సమర్పించాలని %దీచీూ% సెక్షన్ 94 కింద తనకు మరో నోటీసు అందజేసినట్లు కేటీఆర్ వెల్లడించారు. అయితే, %దీచీూ% సెక్షన్ 94 కింద జారీ చేసిన నోటీసులో ఈ ఎలక్ట్రానిక్ పరికరాలను కోరడానికి గల కారణం లేదా ఉద్దేశ్యాన్ని పేర్కొనలేదని, దర్యాప్తుకు అవి ఎందుకు అవసరమో వివరించలేదని కేటీఆర్ తెలిపారు. ఫార్ములా ఈ రేస్ కేసుకు సంబంధించిన అన్ని అధికారిక రికార్డులు ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ వద్ద అందుబాటులో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. కేసుకు సంబంధించిన అన్ని నిర్ణయాలు ఆ శాఖ మంత్రిగా తన అధికారిక హోదాలో తీసుకున్నారని ఆయన స్పష్టం చేశారు. ఆరోపణలలో గతంలో ఉపయోగించిన వ్యక్తిగత ఎలక్ట్రానిక్ పరికరాల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించనప్పటికీ, వాటిని సమర్పించాలని డిమాండ్ చేయడం రాజ్యాంగం ప్రకారం పౌరుడికి మంజూరు చేయబడిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమేనని కేటీఆర్ పేర్కొన్నారు. అంతే కాకుండా దర్యాప్తునకు అటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అవసరమని ఎక్కడా నిర్ధారించబడలేదని ఆయన ఎత్తి చూపారు. ఏదైనా ఎలక్ట్రానిక్ పరికరాలను పరిశీలించాలంటే, డేటాను ట్యాంపరింగ్ చేయడం లేదా దుర్వినియోగం చేయకుండా ఉండటానికి సుప్రీంకోర్టు నిర్దేశించిన కఠినమైన ప్రోటోకాల్‌లను పాటించాలని కెటిఆర్ తెలిపారు. చెల్లుబాటు అయ్యే, స్పష్టమైన కారణం లేకుండా ఎవరూ పరికరాలను సమర్పించమని బలవంతం చేయరాదని ఆయన పేర్కొన్నారు. ఇక 2024 తర్వాత తన మొబైల్ ఫోన్‌ను మార్చుకున్నానని, ప్రస్తుతం పాత ఫోన్‌ను తన వద్ద లేదని ఆయన లేఖలో పేర్కొన్నారు.

## తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలి:ఎస్ఎఫ్ఐ



**ఆకాంక్ష :** ఈరోజు ఎస్ఎఫ్ఐ పరకాల మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి హాజరైన ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దగ్గర పడుతున్న విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సరికాదన్నారు ప్రభుత్వ స్కూల్లో చదివే విద్యార్థులకు మౌలిక సదుపాయలేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ అలాగే రాష్ట్రవ్యాప్తంగా 8000 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని మరోవైపున హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ స్కూల్లో విచ్చలవిడిగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న %ణజూ% గారు చూసి చూసినట్టుగా వ్యవహరిస్తున్నారు ప్రభుత్వ అనుమతులు లేని నిబంధనలు పాటించని పాఠశాలలను గుర్తించి పర్మిషన్ రద్దు చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్. రవళి ప్రవళిక సుజాత మౌనిక శ్రావణి పాల్గొన్నారు

## యువత విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి: 127 డివిజన్ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్..



**ఆకాంక్ష :** 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇవ్వాళ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్ గారు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేసారు.. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ యువత విద్యతో పటు క్రీడల్లో లో కూడా రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దారుఢ్యానికి దోహద పడుతుందని, యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడలపై నెపుణ్యాని పెంచుకుని మంచి క్రీడాకారులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా స్కూళ్ల హెడ్ మాస్టర్లు, టీచర్లు, డివిజన్ బి ఆర్ ఎస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, విద్యార్థులు పాల్గోన్నారు..

## తీన్మార్ మల్లన్నను కలిసిన టీఆర్ఆర్ఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అమృత



**ఆకాంక్ష :** హైదరాబాద్ బోడుప్పల్ లో క్యూ న్యూస్ ఆఫీసులో ఎమ్మెల్సీ శ్రీ తీన్మార్ మల్లన్న గారిని 18-6-2025 బుధవారం మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు షాబాద్ అమృత , టిఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతూరి రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అక్కెనపల్లి గణేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వైనాల లింగన్న , టీఆర్ఆర్ఎస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు ఐతరాజు రాజు ,రజక సీనియర్ నాయకులు శంకర్ పల్లి బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల స్థలంలో ముగ్గు పోసి ప్రారంభించిన స్థానిక 22 డివిజన్ కార్పొరేటర్



**ఆకాంక్ష :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లో భాగంగా దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్ గార్ల ఆదేశానుసారంతో ఈరోజు 22వ డివిజన్ పోచమ్మ మైదాన్ లో లబ్ధిదారుల స్థలంలో ముగ్గు పోసి ప్రారంభించిన స్థానిక 22 డివిజన్ కార్పొరేటర్ బసవరాజ్ కుమారస్వామి గారు మరియు ఈ కార్యక్రమంలో అధికారులు %ూ.జు%. కీర్తన వార్డు ఆఫీసర్ స్రవంతి మరి స్థానిక నాయకులు పాల్గొన్నారు



# విదేశాల్లో మంచి ఉద్యోగం అంటూ ఎర.. తీరా వెళ్లాక వెలుగులోకి అసలు నిజం..!




**తెలంగాణ :** తెలంగాణలో నకిలీ కన్సల్టెన్సీల సంఖ్య విపరీతంగా పెరిగింది. ఇటీవల కాలంలో విదేశాలకు వెళ్తున్న వారిని టార్గెట్ చేసి విదేశాల్లో ఉద్యోగాలు ఇస్తామంటూ మాయమాటలు చెప్పు అమాయకులను మోసం చేస్తున్నాయి. చాలా కన్సల్టెన్సీలకు %ూ+జు (జూతీశీవష్శీతీ స్త్రవఅవతీఝశ్రీ శీట వఎఅస్త్రతీఝత్ం%) కింద రిజిస్టర్ కాకుండానే యథేచ్ఛగా తమ కన్సల్టెన్సీలను నిర్వహిస్తున్నాయి. తెలంగాణలో నకిలీ కన్సల్టెన్సీల సంఖ్య విపరీతంగా పెరిగింది. ఇటీవల కాలంలో విదేశాలకు వెళు న్న వారిని టార్గెట్ చేసి విదేశాల్లో ఉద్యోగాలు ఇస్తామంటూ మాయమాటలు చెప్పు అమాయకులను మోసం చేస్తున్నాయి. చాలా కన్సల్టెన్సీలకు %ూ+జు (జూతీశీవష్శీతీ స్త్రవఅవతీఝశ్రీ శీట వఎఅ-స్త్రతీఝత్ం%) కింద రిజిస్టర్ కాకుండానే యథేచ్ఛగా తమ కన్సల్టెన్సీలను నిర్వహిస్తున్నాయి. ఇప్పుడు ఇదే అమాయకులకు శాపంగా మారింది. బాధితుల దగ్గర నుండి లక్షల రూపాయల్లో డబ్బులు వసూలు చేసి విదేశాలకు పంపించి అక్కడ ఉద్యోగం ఉందని ఆశ చూపిస్తున్నారు. తీరా అక్కడికి వెళ్ళాక ఎలాంటి ఉద్యోగం లేకపోవడంతో మోసపోయామని గ్రహిస్తున్నారు. తిరిగి వచ్చేందుకు కూడా డబ్బులు లేక, ఎంబసీ అధికారులను ఆశ్రయించి ఎలాగోలా స్వదేశానికి తిరిగి వచ్చి ఇక్కడ పోలీసులను ఆశ్రయిస్తున్నారు. హైదరాబాద్‌లో రెండు కన్సల్టెన్సీల నిర్వాకాన్ని తెలంగాణ సీఐడీ పోలీసులు బయటపెట్టారు. సికింద్రాబాద్ మారేడ్‌పల్లి వేదికగా %ఝఝస్త్రశ్రీవ జుఇజూవతీ ఎఎఅ-స్త్రతీఫ్అశీఅ% అనే కన్సల్టెన్సీ నిర్వహిస్తున్నారు. కూకట్‌పల్లిలో ఉన్న %ూఎతీఝుఽ ోబఽఎ% కన్సల్టెన్సీతో కుమ్మక్కై చాలామంది బాధితుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేశారు. విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామంటూ నమ్మించారు. తీరా అక్కడికి వెళ్లి చూస్తే ఎలాంటి ఉద్యోగం లేకపోవడంతో మోసపోయామని బాధితులు వాపోతున్నారు. ముఖ్యంగా మాల్టాలో ఉద్యోగాలు ఇప్పిస్తామని రెండు తెలుగు రాష్ట్రాల నుండి సుమారు వంద మందికి పైగా బాధితుల దగ్గర నుండి లక్షల రూపాయలు వసూలు చేశారు. ఒక బాధితుడి దగ్గర నుండి సుమారు 5 లక్షల రూపాయల డబ్బులను వసూలు చేశారు. అక్కడి వెళ్లి మోసపోయామని గ్రహించిన బాధితులు, ఎలాగోలా స్వదేశానికి తిరిగి వచ్చారు. తిరిగి హైదరాబాద్ చేరుకున్న బాధితులు తమ మోసపోయిన తీరును వివరిస్తూ పోలీసులను ఆశ్రయించారు. హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పలు కేసులు నమోదు కావటంతో %జూఔ% పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దీంతో ఈ కన్సల్టెన్సీల అసలు వ్యవహారం బయటపడింది. కన్సల్టెన్సీ నిర్వహకులను అదుపులోకి తీసుకున్న దర్యాప్తు చేపట్టారు. ఇప్పటివరకు మొత్తం ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. అదేవిధంగా కన్సల్టెన్సీ డైరెక్టర్లను సీఐడీ పోలీసులు విచారిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కన్సల్టెన్సీలను నమ్మవద్దు అని విదేశాలకు వెళుతున్న వారికి తెలంగాణ సీఐడీ పోలీసులు సూచనలు చేస్తున్నారు.

# పాఠశాల తరగతి గదిలో నుంచి అదే పనిగా శబ్ధాలు.. తొంగి చూసేసరికి కెవ్వు కేక..!



**ఆకాంక్ష :** పరిసరాల పరిశుభ్రత లేకపోవడం.. ప్రభుత్వ పాఠశాలు, ఆశ్రమ పాఠశాలల పక్కనే పిచ్చి మొక్కలు విచ్చలవిడిగా పెరుగుతున్నాయి. వాటిని తొలగించకపోవడంతో స్కూళ్లలో పాములు, తేళ్లు స్వైర విహారం చేస్తున్నాయి. ఏకంగా తరగతి గదుల్లోకి ప్రవేశించి బుసలు కొడుతున్నాయి. హనుమకొండ జిల్లాలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో పాము హల్చల్ చేసింది. పంతుళ్ళను పరుగులు పెట్టించింది. పరిసరాల పరిశుభ్రత లేకపోవడం.. ప్రభుత్వ పాఠశాలు, ఆశ్రమ పాఠశాలల పక్కనే పిచ్చి మొక్కలు విచ్చలవిడిగా పెరుగుతున్నాయి. వాటిని తొలగించకపోవడంతో స్కూళ్లలో పాములు, తేళ్లు స్వైర విహారం చేస్తున్నాయి. ఏకంగా తరగతి గదుల్లోకి ప్రవేశించి బుసలు కొడుతున్నాయి. హనుమకొండ జిల్లాలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో పాము హల్చల్ చేసింది. పంతుళ్ళను పరుగులు పెట్టించింది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాణిక్యపూర్‌లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఈ ఘటన జరిగింది.. పాఠశాల ఆవరణలోని అంగన్‌వాడి కేంద్రం వద్ద పాము హల్చల్ చేసింది. పక్కనే ఉన్న నర్సరీ నుంచి పాఠశాలలోకి ప్రవేశించిన పాము అక్కడున్న వారిని పరుగులు పెట్టించింది. పామును ముందే గమనించిన అంగన్‌వాడి కేంద్రం నిర్వాహకులు, ముందే గది తలుపులు వేశారు. కానీ చిన్న గ్యాప్ లో నుండి గదిలోకి వెళ్లిన పాము అక్కడే తిష్ట వేసింది. దాదాపు రెండు గంటల తర్వాత స్నేక్ క్యాచర్ వచ్చి ఆ పామును పట్టారు. స్కూల్ ఆవరణలో నిత్యం సంచరిస్తున్న పాములను చూసి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాల పక్కనే హరితహారం కోసం నర్సరీ నిర్వహిస్తున్నారు. అందులో శుభ్రత లేకపోవడం, చెత్త పేరుకుపోవడంతో పాములు, తేళ్లు స్వైర విహారం చేస్తున్నాయని అంటున్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాములు, తేళ్లను చూసి ఆందోళన ఆందోళన చెందుతున్నారు. స్కూల్ పక్కన ఏర్పాటు చేసిన నర్సరీని తొలగించి పాముల నుండి విముక్తి కల్పించాలని కోరుతున్నారు.

# ఉప్పునీరు వల్ల రైతులు నష్టం కూటమి నేతలు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ కు ఫిర్యాదు

**ఉప్పలగుప్తం (ఆకాంక్ష ) :** మేజర్ న్యూస్అమలాపురం నియోజకవర్గం మమ్మిడివరం నియోజకవర్గం రైతులు చిక్కం భీముడు ఆధ్వర్యంలో కలెక్టర్ ని కలిసిన రైతులు ఉప్పు నీరువల్ల కలిగే నష్టాలను వివరించిన రైతులు మేజర్ డ్రెయిన్ ద్వారా సముద్రపు ఉప్పు నీరు ప్రవహిస్తూ పంట కాలువలను ప్రవహించి తద్వారా పిల్ల కాలువలోకి ప్రవ ఈస్తూ ఉన్నది ఉప్పు నీరు చేరిన మా పంట భూములు ఒక పంట మాత్రమే పరిమితం చేసినాము ప్రభుత్వం వారు సరైన శాశ్వతం పరిష్కరించకపోతే మేము రెండో పంట కూడా పండించే పరిస్థితి లేదు మా రైతులకు మేలు జరిగే విధంగా శాశ్వత పరిష్కారంగా రెండు మేజర్ డ్రైయిన్ కలిపే ప్రాంతంలో ఆటోమేటిక్ రెగ్యులేటరీ సిస్టం పవర్ లిఫ్టును ఏర్పాటు చేసి ట్రైన్లు పూడిక తీసి మరమ్మత్తులు చేసి గట్లు బలపరిచి ఇసుగ మేటలను తొలగించి మా రైతుల అందరం ముంపు బారిన పడకుండా మరిముఖ్యంగా ఉప్పునీటి బారిన పడకుండా శాశ్వత పరిష్కారం చూపి మా రైతులు రెండు పంటలు పట్టించుకునేందుకు దోహదపడి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారికి రైతులు విన్నవించుకున్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల సంయుక్త కార్యదర్శి చిక్కం బీముడు మోటూరిరవి నల్ల బాపండి చిక్కం పెద్దబ్బులు గారు నల్లసత్యనారాయణ గారు బండారువెంకటేశ్వరరావు రవణ మధు అడబాల సత్యనారాయణ గారు మంచం బాలకృష్ణ ఆకేటి వెంకన్న గొల్ల కోటి వెంకటేష్ జనసేన గ్రామ కమిటీ అధ్యక్షుడు చిక్కం వెంకటకృష్ణ , కోడి శివ బిక్కిన ఏసు సలాది తాతారావు తాళ్ల రవి టిడిపి సీనియర్ నాయకులు పెయ్యల దుర్గారావు దున్నాల దుర్గ మారిశెట్టి రమేష్ నాగులపల్లి పరశురాం అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

# ఆయన వయస్సు 70 ఏళ్లు.. ముగ్గురు మహిళలతో అలా.. చివరకు ఇలా..



**హైదరాబాద్ :** హైదరాబాద్‌కు చెందిన 70 ఏళ్ల విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి హనీ ట్రాప్‌కు గురై రూ. 38.73 లక్షలు కోల్పోయారు. ఫేస్‌బుక్‌లో మహిళ పేరుతో పరిచయం పెంచుకున్న సైబర్ నేరగాళ్లు.. ఇంటర్నెట్ సౌకర్యం, అనారోగ్యం పేరుతో డబ్బులు వసూలు చేశారు. అనంతరం మైనర్ సోదరితో చాటింగ్ చేయించామని బెదిరించి.. నకిలీ పోలీసులు (కానిస్టేబుల్, ఎస్సై) పేరుతో బ్లాక్‌మెయిల్ చేశారు. బాలిక చదువు, తల్లి రుణం, కేసు సెటిల్‌మెంట్ల పేరుతో దశలవారీగా లక్షల రూపాయలు కాజేశారు. ఇలాంటి సైబర్ మోసాల పట్ల ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ మోసాలు, ప్రత్యేకించి 'హనీ ట్రాప్' వంటి ఘటనలు పెరుగుతున్నాయి. సైబర్ నేరగాళ్లు అమాయకులను, వృద్ధులను లక్ష్యంగా చేసుకుని.. వారిని ట్రాప్‌లో పడేసి భారీగా నగదును కాజేస్తున్నారు. తాజాగా.. హైదరాబాద్‌కు చెందిన 70 ఏళ్ల విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి ఒకరు ఇలాంటి హనీ ట్రాప్‌కు గురై ఏకంగా రూ. 38.73 లక్షలు పోగొట్టుకున్నారు. ఈ దారుణమైన మోసం ఫేస్‌బుక్‌లో ఒక మహిళా ప్రొఫైల్ నుంచి వచ్చిన ఫ్రెండ్ రిక్వెస్ట్‌తో ప్రారంభమైంది. సైబర్ నేరగాళ్లు చాకచక్యంగా ఆ వృద్ధుడికి మహిళ పేరుతో ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపారు. ఆ మహిళ.. తన తండ్రి తమను వదిలేసి వెళ్ళిపోయాడని, తల్లి టైలర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుందని పరిచయం చేసుకుని సానుభూతిని పొందాలని చూసింది. ఈ చాటింగ్‌లో నిమగ్నమైన ఆ విశ్రాంత ఉద్యోగి, ఆమె మాయమాటలను నమ్మాడు ఆ తర్వాత.. చాటింగ్ చేసేందుకు ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని, అందుకు ఒక కేబుల్ ఆపరేటర్ నంబర్ ఇచ్చింది. ఆమె చెప్పిన కేబుల్ ఆపరేటర్‌కు రూ. 10,000 పంపిన వృద్ధుడు.. ఆ తర్వాత మహిళ నుంచి ఫేస్‌బుక్‌లో ఎలాంటి స్పందన రాకపోవడంతో ఆ కేబుల్ ఆపరేటర్‌తోనే చాటింగ్ కొనసాగించాడు. సదరు మహిళ అనారోగ్యంతో ఆస్పత్రిలో ఉందని కేబుల్ ఆపరేటర్ చెప్పడంతో.. ఆ వృద్ధుడు మరో రూ. 10 లక్షలు పంపాడు. అనంతరం క్రెడిట్ కార్డు నుంచి ఇంకో రూ. 2.65 లక్షలు చెల్లించాడు. కొన్ని రోజుల తర్వాత.. ఆ మహిళ దుబాయ్ వెళ్ళిపోయిందని, ఆమె కాంటాక్ట్ ఏవీ లేవని కేబుల్ ఆపరేటర్ నమ్మబలికాడు. ఈ దశలోనూ ఆ విశ్రాంత ఉద్యోగి మోసగాళ్ల వలలో చిక్కుకున్నాడు. అప్పుడు.. కేబుల్ ఆపరేటర్ తన తల్లి, మైనర్ సోదరి ఆ వృద్ధుడితో మాట్లాడాలనుకుంటున్నారని చెప్పగా, బాధితుడు అందుకు అంగీకరించాడు. ఇక ఇక్కడి నుంచి మోసం మరింత తీవ్రరూపం దాల్చింది. కొన్ని రోజుల పాటు ఆ వృద్ధుడు కేబుల్ ఆపరేటర్ తల్లి, మైనర్ సోదరితో లైంగికంగా చాటింగ్ చేశాడు. ఇదే అదునుగా భావించిన కేబుల్ ఆపరేటర్ అతడిని బెదిరించడం మొదలుపెట్టాడు. తన తల్లి, మైనర్ చెల్లితో చాటింగ్ చేశావని పోలీసులకు ఫిర్యాదు చేస్తా అంటూ బెదిరింపులకు దిగాడు. ఈ బెదిరింపులతో భయపడిన బాధితుడికి.. మరో వ్యక్తి పోలీస్ కానిస్టేబుల్ పేరుతో సందేశం పంపాడు. నీపై ఈ కేసు కొట్టేయాలంటే.. డబ్బు కట్టాలని డిమాండ్ చేశాడు . ఈ దశలో బాలిక చదువు, తల్లి డ్వాక్రా రుణం చెల్లింపు నిమిత్తం ఆ వృద్ధుడు ఏకంగా రూ. 12.5 లక్షలు చెల్లించాడు. 'సెటిల్ చేసిన కానిస్టేబుల్, ఎస్సైలకు రూ. 1 లక్ష సమర్పించుకున్నాడు. ఇంతలో మరొక షాక్.. కొత్త ఎస్సై వచ్చానని, కేసు అవ్వకుండా ఉండాలంటే రూ. 10 లక్షలు ఇవ్వాలి అని మరో వ్యక్తి డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు మరో రూ. 7 లక్షలు పంపాడు. ఇలా అడుగడుగునా మోసగాళ్ల ఉచ్చులో చిక్కుకుంటూ.. ఆ వృద్ధుడు చివరికి మొత్తం రూ. 38.73 లక్షలు పోగొట్టుకున్నాడు. ఇంత భారీ మొత్తాన్ని కోల్పోయిన తర్వాతే తాను మోసపోయినట్లు గ్రహించాడు. అయితే అప్పటికే ఆలస్యం అయిపోయింది. ఈ సంఘటన సైబర్ నేరగాళ్లు ఎంతమందిని, ఎలా లక్ష్యంగా చేసుకుంటున్నారో తెలియజేస్తుంది. ఇలాంటి 'హనీ ట్రాప్' మోసాలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. సైబర్ నేరగాళ్లు వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి, దాన్ని దుర్వినియోగం చేస్తూ అమాయకులను ఆర్థికంగా, మానసికంగా దోపిడీ చేస్తున్నారు. పోలీసులు నిరంతరం ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఎవరైనా పోలీసులుగా పరిచయం చేసుకుని డబ్బు డిమాండ్ చేస్తే.. వెంటనే స్థానిక పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ (1930)కి ఫిర్యాదు చేయండి. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని సూచించారు.

# ఆ 30 వేల మంది ఓటర్ల పేర్లు తొలగింపు.. లిస్ట్‌లో మీ పేరు ఉందేమో చెక్ చేసుకోండి




**తెలంగాణ :** తెలంగాణ ఓటర్ల జాబితా నుండి 30 వేల పేర్లను తొలగించినట్లు సీఈఓ సుదర్శన్ రెడ్డి తెలిపారు. డబుల్ ఓట్లు కలిగి ఉన్నవారి వివరాలు సేకరించి, వారి సూచనల మేరకు తొలగింపులు జరిగాయన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల సంఖ్యను 1500 నుండి 1200కు తగ్గించామని, మొబైల్ ఫోన్ల డిపాజిట్‌కు ఏర్పాట్లు చేస్తామని ఆయన పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఇంకా సమయం ఉందని, కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ఓటర్ల జాబితా నుంచి 30 వేల మంది పేర్లను తొలగించినట్లుగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ) సుదర్శన్ రెడ్డి తెలిపారు. అలానే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నిర్వహణపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. 30 వేల మంది పేర్లను తొలగించడానికి గల కారణాలను కూడా వివరించారు. ఈ క్రమంలో సుదర్శన్ రెడ్డి.. మంగళవారం నాడు బీఆర్‌కేఆర్ భవన్‌లోని తన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) తాజా మార్గదర్శకాలను వెల్లడించారు. కేంద్ర ఆదేశాల ప్రకారమే తెలంగాణలో ఉన్న డబుల్ ఓట్లను గుర్తిస్తున్నామని తెలిపారు. ఇక రెండుచోట్ల ఓటరుగా నమోదైన వారి వివరాలు సేకరించి.. వారితో మాట్లాడి.. వారి సూచన మేరకు ఒకచోట ఓటు తొలగిస్తున్నామని సుదర్శన్ రెడ్డి చెప్పుకొచ్చారు. పొరుగు రాష్ట్రాలైన ఏపీ, కర్ణాటక, తమిళనాడుతో పాటు పలు ఇతర రాష్ట్రాలకు చెందిన 58 వేల మందికి తెలంగాణలో ఓటు హక్కు ఉందని తెలిపారు. అలాంటి వారి జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం తమకు పంపిందన్నారు. ఈక్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు.. ఇతర రాష్ట్రాల అధికారులతో చర్చించి.. తెలంగాణతో పాటు ఇతర ప్రాంతాల్లో ఓటు హక్కు కలిగి ఉన్న వారిలో సుమారు 30 వేల మంది పేర్లను రాష్ట్ర ఓటర్ల జాబితా నుంచి తొలగించామని సుదర్శన్ రెడ్డి చెప్పుకొచ్చారు. కేంద్ర ఎన్నికల సంఘం తాజా మార్గదర్శకాల గురించి సుదర్శన్ రెడ్డి వివరించారు. ఇక ఇప్పటివరకు ఒక్కో పోలింగ్ కేంద్రంలో ఓటర్ల సంఖ్య 1500 ఉండగా.. తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం ఈ సంఖ్యను 1200కు తగ్గించినట్లు సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. అందువల్ల రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలు పెరిగే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఇకపై ఓటర్లు తమ మొబైల్ ఫోన్లను డిపాజిట్ చేసేందుకు గాను పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నాము అని తెలిపారు. ఓటరు కార్డును ఆధార్‌తో అనుసంధానం చేయడం అనేది తప్పనిసరి కాదని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. కానీ గ్రామీణ ప్రాంతాల్లో 84 శాతం ఓటర్ ఐడీలు ఆధార్ కార్డ్‌తో అనుసంధానం అయ్యాయని తెలిపారు. అలానే జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక ఎప్పుడు ఉండనుంది అనే దానిపై కూడా సుదర్శన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చనిపోయినట్లు.. అసెంబ్లీ నుంచి తమకు సమాచారం వచ్చిందని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఆరు నెలల సమయం ఉందన్నారు. ఇప్పటికే రెండు, మూడు రాష్ట్రాల్లో ఖాళీ అయిన స్థానాలకు ఉప ఎన్నిక షెడ్యూల్ వచ్చిందని.. అందువల్ల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఇక ఇప్పట్లో నోటిఫికేషన్ రాకపోవచ్చన్నారు. అంతేకాక ఈ ఉప ఎన్నిక ఎప్పుడు నిర్వహించాలనే దానిపై కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంటుందని సుదర్శన్ రెడ్డి తెలిపారు.

# మరో 2 రోజులు మాత్రమే ఛాన్స్

- రైతు భరోసాకు కొత్త రైతులకు అవకాశం
- జూన్ 20 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం
- ఇప్పుడు అప్లై చేసుకుంటేనే రెండో విడతలో డబ్బులు
- రైతు భరోసాకు అప్లై చేసుకోవడానికి 2 మాత్రమే సమయం

**తెలంగాణ :** తెలంగాణ ప్రభుత్వం రైతులకు శుభవార్త తెలిపింది. ఖరీఫ్ సీజన్ రైతు భరోసా నిధులను విడుదల చేసింది. కొత్తగా భూమి హక్కులు పొందిన రైతులు కూడా ఈ పథకానికి అర్హులేనని తెలిపింది. జూన్ 20 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించింది. అర్హులైన రైతులు అవసరమైన పత్రాలతో ఏఈవోను సంప్రదించి నమోదు చేసుకోవాలని సూచించింది. ఇప్పటివరకు 51.70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 3,902 కోట్లు జమ చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేస్తుంది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి.. రైతు భరోసా నిధులను విడుదల చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం నాడు అధికారికంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎకరాలతో సంబంధం లేకుండా అర్హులైన రైతులందరి ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేస్తామని తెలిపారు. 9 రోజుల్లో రైతుల ఖాతాల్లో 9 వేల కోట్ల రూపాయలు జమ చేస్తామని వెల్లడించారు. నేడు బుధవారం నాటికి మూడు ఎకరాల వరకు రైతు భరోసా నిధులు జమ అయ్యాయి. ఈక్రమంలో రైతు భరోసాపై ప్రభుత్వం కీలక అలర్ట్ జారీ చేసింది. వారికి రైతు భరోసా అందాలంటే.. మరో రెండు రోజులు మాత్రమే అవకాశం ఉందని తెలిపింది. ఆ వివరాలు. తెలంగాణ సర్కార్ రైతులకు కీలక అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో కొత్తగా భూముల యాజమాన్యం పొందిన రైతులకు కూడా రైతు భరోసాకు అర్హులవుతారని తెలిపింది. ఈ నెల అనగా జూన్ 5 వరకు భూమి యాజమాన్య హక్కులు పొందిన రైతులు కూడా ఈ పథకానికి అర్హులుగా పరిగణించబడతారని తెలిపింది. ప్రభుత్వం తీసుకున్న ఈ తాజా నిర్ణయం వల్ల కొత్తగా భూములు పొందిన వారు, ఇతర కారణాల వల్ల ప్రభుత్వ సాయం అందని వారు కూడా.. ఎకరాకు 6 వేల రూపాయల చొప్పున రైతు భరోసా పథకం కింద ఆర్థిక సాయం పొందుతారు. అయితే వీరు ఆర్థిక సాయం పొందాలంటే.. ముందుగా రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి. అందుకు మరో రెండు రోజుల సమయం మాత్రమే సఉంది. అంటే జూన్ 20 వరకు వీరు దరఖాస్తు చేసుకోవచ్చు. అలా అప్లై చేసుకున్న వారికి మాత్రమే రైతు భరోసా సాయం అందుతుందని అధికారులు తెలిపారు. రైతు భరోసా పథకానికి అర్హులైన వారు.. జూన్ 20వ తేదీ వరకు అప్లై చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసుకోవాలని భావించిన వారు సంబంధిత ఏఈవో దగ్గరకు వెళ్లి అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించాలి రైతులు తమ పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డ్ జీరాక్స్, బ్యాంక్ పాసు బుక్ వంటి డాక్యుమెంట్లను ఇవ్వాల్సి ఉంటుంది. ఈ వివరాలతో సంబంధిత రైతు తమ పేరును పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి. అధికారికంగా నమోదు పూర్తయిన వారికి రైతు భరోసా కింద ఎకరాకు 6 వేల రూపాయలు చొప్పున ఏడాదికి రెండు సార్లు 12 వేల రూపాయల ఆర్థిక సాయం అందుతుంది. ఈ గడువు పూర్తయిన తర్వాత అప్లై చేసుకుంటే.. వాటిని పరిగణించరు. రైతు భరోసా కింద.. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 51.70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 3,902 కోట్లు జమ చేసినట్టు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. ఈసారి ఎకరాలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి రైతు ఖాతాలో నిధులు జమ చేస్తామని ప్రకటించింది.

# అబ్బా.. ఏం వాడకం సార్.. ప్రభాస్‌ను ట్రాఫిక్ పోలీసులు మాములుగా వాడలేదుగా




**హైదరాబాద్ :** ప్రభాస్ 'ది రాజా సాబ్' టీజర్ వీడియోను హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు రోడ్డు భద్రతకు వినియోగించారు. బండి నెమ్మదిగా, హెల్మెట్ ధరించాలి అనే సందేశంతో వినూత్న వీడియో విడుదల చేశారు. టీజర్ డైలాగ్‌లు, సాహో, మిర్చి సన్నివేశాలు వాడుకున్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసేవారిలో మార్పు తేవడమే లక్ష్యంగా దీనిని రూపొందించారు. ఈ ప్రచారం వైరల్ అయింది. నెటిజన్ల నుంచి ప్రశంసలు అందుకుంది. రాజాసాబ్ డిసెంబర్ 5, 2025న విడుదల కానుంది. ప్రభాస్ నటించిన తాజా చిత్రం 'ది రాజా సాబ్' టీజర్ విడుదలై అద్భుతమైన స్పందనను అందుకుంటుంది. యూట్యూబ్‌లో రికార్డు స్థాయి వ్యూస్‌తో ఈ టీజర్ అదరగొడుతోంది. ఈ టీజర్‌లోని కొన్ని సీన్లను ఉపయోగించుకొని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఒక వినూత్నమైన రోడ్డు భద్రతా అవగాహన ప్రచారాన్ని చేపట్టారు. 'వాహనం నెమ్మదిగా నడపాలి, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి' అనే ముఖ్య సందేశాలను ప్రభాస్ డైలాగ్‌లతో కలిపి ఒక ఆకర్షణీయమైన వీడియోను విడుదల చేశారు. ప్రస్తుతం వాళ్లు విడుదల చేసిన ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

### సినిమా డైలాగులతో సురక్షిత ప్రయాణం..

హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ బృందం యువత ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకొని, వారికి చేరువయ్యేలా ఈ ప్రచార వీడియోను రూపొందించింది. 'రాజాసాబ్' టీజర్‌లోని 'హలో... హలో... బండి కొంచెం మెల్లగా... అసలే మన లైఫ్ అంతంతమాత్రం' అనే డైలాగ్‌ను అత్యంత ప్రభావవంతంగా ఉపయోగించారు. ఈ వీడియో ప్రభాస్ గత చిత్రం 'సాహో'లోని 'ఇట్స్ షో టైమ్' అనే డైలాగ్‌తో ప్రారంభమవుతుంది. ఆ వెంటనే ప్రభాస్ వేగంగా బైక్‌పై దూసుకెళ్లే దృశ్యం కనిపిస్తుంది. అప్పుడే 'రాజాసాబ్' డైలాగ్ ప్లే అవుతుంది. ఈ వినూత్న విధానం ర్యాష్ డ్రైవింగ్ చేసేవారిలో.. తమ వేగవంతమైన డ్రైవింగ్‌తో ఇతరులకు ఇబ్బందులు కలిగించేవారిలో మార్పును తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. 'అసలే మన లైఫ్ అంతంతమాత్రం' అనే డైలాగ్‌ను జోడించడం ద్వారా ప్రాణాల విలువను గుర్తుచేసే విధంగా ఈ వీడియో రూపొందించారు. అనంతరం.. ప్రభాస్ నటించిన 'మిర్చి' సినిమాలో హెల్మెట్ ధరించి, బైక్‌పై నెమ్మదిగా దిగే సన్నివేశాన్ని వీడియోకు జోడించి.. 'హెల్మెట్ ధరించండి, నెమ్మదిగా వెళ్లండి' అనే స్పష్టమైన సందేశాన్ని అందించారు. ఈ విధంగా.. సినీ స్టార్ ప్రభాస్ ద్వారా రోడ్డు భద్రత నియమావళిని ప్రచారం చేయడం ద్వారా ట్రాఫిక్ రూల్స్ అందరికీ అర్థం అయ్యే విధంగా

### సోషల్‌మీడియాలో విస్తరణ..

హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల ఈ వినూత్న ఆలోచనా విధానంపై నెటిజన్ల నుంచి ప్రశంసలు వస్తున్నాయి. 'కొందరికి ఎలా చెబితే అర్థమవుతుందో, అలాగే చెప్పేశారు మన పోలీసులు' అంటూ అనేకమంది ఈ వీడియోను షేర్ చేస్తున్నారు. ఇది ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. సాధారణంగా.. అధికారిక హెచ్చరికలు యువతకు చేరువ కావడం కష్టం. కానీ.. వారికి ఇష్టమైన నటుడి డైలాగులు, దృశ్యాలను ఉపయోగించి సందేశం ఇస్తే.. అది వారిలో బలమైన ముద్ర వేస్తుంది. హైదరాబాద్ వంటి మెట్రో నగరాల్లో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్, ప్రమాదాల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి అవగాహన కార్యక్రమాలు అవసరం. ప్రభుత్వ సంస్థలు సామాన్య ప్రజలతో, ముఖ్యంగా యువతతో కనెక్ట్ అవ్వడానికి సోషల్ మీడియాను ఎలా సమర్థవంతంగా ఉపయోగించుకోవచ్చో ఈ ప్రచారం నిరూపించింది.

# తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తామని ఘరానా మోసం.. ఏకంగా రూ.72 లక్షలు కాజేసిన కేటుగాళ్లు!




**సికింద్రాబాద్ ఆకాంక్ష :** సికింద్రాబాద్ మోండా మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘరానా మోసం వెలుగు చూసింది. తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తానని చెప్పిన ఓ గ్యాంగ్ అమాయక ప్రజల నుంచి ఏకంగా 72 లక్షల రుపాయలు కాజేసింది. బాధితుల ఫిర్యాదుతో ఘటనపై కేసు నమోదు చేసుకన్న పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఎవరూ ఎవరికి ఉత్తి పుణ్యానికే మంచి చేయరు. మనకు లాభం చేకూరేలా అయితే అస్సలు సహకరించరు. అలా అని అందరూ అలానే ఉంటారని కాదు.. ఎక్కడో కొన్ని చోట్ల మంచివాళ్లు కూడా ఉంటారు. ఇదంతా ఎందుకు మాట్లాడుతున్నామంటే. తక్కువ ధరకే అది ఇస్తాం.. ఇది ఇస్తాం.. లేదా కొంచెం డబ్బు పెట్టుబడి పెట్టండి, దానికి రెండింతలు సంపాదించుకోవచ్చని మాయమాటలు చెప్పి మోసం చేసేవాళ్లు ఈ మధ్య మరీ ఎక్కువైపోయారు. అలాంటి మోసమే ఇక్కడ కూడా జరిగింది. తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తామని చెప్పి ఓ గ్యాంగ్ డబ్బులు కాజేసింది. వివరాల్లోకి వెళితే.. సికింద్రాబాద్ మోండా మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తామని అక్షరాల 72 లక్షల రూపాయలు ఉన్న బ్యాగ్‌తో సహా పరారైంది ఓ గ్యాంగ్. వారిని నమ్మిన ఆ అమాయక జనాలు కూడా తక్కువ ధరకే బంగారం సొంతం చేసుకోవచ్చని, బయట ధరలు విపరీతంగా ఉన్నాయని పిచ్చి ఆలోచన చేశారు. ఇంకేముంది ఇదే ఆ ముఠాకి అవకాశంగా మారింది. ఏవేవో మాయమాటలు చెప్పి, తక్కువ ధరలోనే బంగారం ఇప్పిస్తామని వాళ్లను నమ్మించిన ముఠా వారి వద్ద ఉన్న డబ్బుల బ్యాగ్‌తో మాయం చేసింది. వారికి ఎలాంటి అనుమానం రాకుండా, ఒకవేళ పోలీసులు వెతికినా పట్టుబడే అవకాశం ఉండకూడదని ఆ బ్యాగ్‌ను మరో గ్యాంగ్‌కు ఇచ్చి అక్కడి నుంచి పంపేసింది. ఇక బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాల దృశ్యాల ఆధారంగా నిందితులను గుర్తించారు. ఐదు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పరారీలో ఉన్న నిందితులను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు.

# గూగుల్ అంటే ఏంటో ఒక్క మాటలో చెప్పేసిన సీఎం రేవంత్ రెడ్డి.. ఏమన్నారంటే..




**ఆకాంక్ష :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిజిటల్ సమాచారం భద్రతపై ప్రాధాన్యతను వివరించారు. హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను ఆయన ప్రారంభించిన సందర్భంలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. గూగుల్ వంటి వినూత్న సంస్థలకు తెలంగాణ ఒక ఉత్తమ పెట్టుబడుల గమ్యస్థానంగా మారుతోందన్నారు. స్కిల్ యూనివర్సిటీ ద్వారా నైపుణ్యాలు పెంపొందిస్తున్నామన్నారు. 2035 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చాలనే లక్ష్యం ఉందని వెల్లడించారు. ప్రపంచం అత్యంత వేగంగా డిజిటల్ యుగంగా పరివర్తన చెందుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ఆధునిక ప్రపంచంలో డిజిటల్ సమాచారం సురక్షితంగా ఉంటేనే ప్రజలు క్షేమంగా ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను (జీఎస్ఈసీ) ప్రారంభించిన అనంతరం ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. జీఎస్ఈసీ కేంద్రాన్ని హైదరాబాద్‌లో నెలకొల్పడం పట్ల తన సంతోషాన్ని వ్యక్తపరుస్తూ.. డిజిటల్ భద్రతే దీనికి ప్రధాన లక్ష్యమని సీఎం వివరించారు.

### నూతన ఆవిష్కరణల భాగస్వామ్యం..

'గూగుల్ ఒక వినూత్న సంస్థ(ఇన్నోవేటివ్ కంపెనీ).. మాది కూడా ఒక వినూత్న ప్రభుత్వం(ఇన్నోవేటివ్ గవర్నమెంట్) అని సీఎం రేవంత్‌రెడ్డి గూగుల్ అంటే ఏంటో ఒక్క మాటలో చెప్పేశారు. ఈ వ్యాఖ్యలు టెక్నాలజీ రంగంలో గూగుల్ సాధిస్తున్న ప్రగతిని ప్రశంసిస్తూనే.. తెలంగాణ ప్రభుత్వం కూడా నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని స్పష్టం చేశాయి. తెలంగాణ యువతకు నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో ఇప్పటికే స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఈ విశ్వవిద్యాలయం యువతకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందించి, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే విధంగా తీర్చిదిద్దుతుంది. తెలంగాణ ఇప్పుడు ఉత్తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుతోందని.. దేశ, విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షిస్తోందని సీఎం ఉద్ఘాటించారు. సుస్థిరమైన ఆర్థిక వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం, 2035 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా.. మరియు 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే ఆకాంక్షను వ్యక్తం చేసింది. ఈ లక్ష్యాలను సాధించడానికి పటిష్టమైన డిజిటల్ భద్రతా మౌలిక సదుపాయాలు అవసరం కానున్నాయి.

### తెలంగాణ రైజింగ్..

ముఖ్యమంత్రి తన ప్రసంగంలో తెలంగాణ రైజింగ్ అనే నినాదాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. ఇందులో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చాలనే ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని ప్రభుత్వం పెట్టుకుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ మహిళలు ధనిక పెట్టుబడిదారులకు పోటీదారులుగా మారుతున్నారని, ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మహిళల భాగస్వామ్యాన్ని గణనీయంగా పెంచుతుందని వివరించారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను ఇది స్పష్టం చేస్తుంది. ప్రభుత్వ పాలనలో నూతన ఆవిష్కరణలు, విధాన సంస్కరణలను తీసుకువచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇది పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంపొందించడమే కాకుండా.. పౌర సేవలను మరింత సమర్థవంతంగా అందిస్తుంది. జీఎస్ఈసీ వంటి అంతర్జాతీయ కేంద్రాల ఏర్పాటు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, మహిళా సాధికారత లక్ష్యాలు తెలంగాణను కేవలం ఒక ప్రాంతీయ శక్తిగా కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో ఒక ముఖ్యమైన ఆర్థిక, సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దడానికి దోహదపడతాయని ప్రభుత్వం విశ్వసిస్తోంది. డిజిటల్ భద్రతను పటిష్టం చేయడం ద్వారా, తెలంగాణ తన అభివృద్ధి ప్రస్థానంలో మరింత వేగంగా ముందుకు సాగగలదు.

# బనకచర్లకు వ్యతిరేకంగా కలిసి పోరాడుదాం..



**ఆకాంక్ష :** రాజకీయాలకతీతంగా బనకచర్లపై పార్టీలన్నీ పోరాడాలి సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బనకచర్లపై సచివాలయంలో అఖిలపక్ష ఎంపీలతో భేటీ అయిన ఆయన ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు మూడు విధాలుగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. ప్రధాని సహా కేంద్రమంత్రులను కలిసి ఈ ప్రాజెక్టుపై అభ్యంతరాలు చెబుతామన్నారు. కిషన్‌రెడ్డి కూడా తమతో కలిసి రావాలని సీఎం రేవంత్ అన్నారు. నాడు కేసీఆర్, జగన్ కలిసి రాయలసీమ గోదావరి నీళ్లు తరలిస్తామన్నారని గుర్తు చేశారు. గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై బుధవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన అఖిలపక్ష ఎంపీల సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశం తర్వాత సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. గోదావరి-బనకటర్లపై ఏ విధంగా ముందుకు వెళ్లాలి అనే అంశంపై విపక్షాలతోనూ చర్చించామని, బనకచర్లపై ఎంపీలు తమ అభిప్రాయాలు తెలిపారని అన్నారు. రాజకీయపరంగా ఎలా ఉన్నా రైతుల విషయంలో మాత్రం రాజీ పడే ప్రసక్తే లేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మా ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాలే ముఖ్యమని తెలిపారు. రాజకీయాలకతీతంగా బనకచర్లపై పార్టీలన్నీ పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. గోదావరి నుంచి 3 వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 3 వేల టీఎంసీల అంశం అక్కడి నుంచే మొదలైందని.. నాటి తెలుగు రాష్ట్రాల సీఎంలు కేసీఆర్, జగన్ కలిసి రాయలసీమకు గోదావరి నీళ్లు తరలిస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. బనకచర్లకు అప్పుడే అంకురార్పణ జరిగింది తెలిపారు. బనకచర్ల ప్రాజెక్ట్‌పై 3 రకాలుగా ముందుకు సాగుతున్నామని..ప్రధాని సహా కేంద్రమంత్రులను కలిసి ఈ ప్రాజెక్టుపై అభ్యంతరాలు చెబుతామన్నారు. కిషన్‌రెడ్డి కూడా తమతో కలిసి రావాలని సీఎం రేవంత్ అన్నారు. ఈ పొలిటికల్ ఫైట్ లో న్యాయం జరగకపోతే లీగల్ ఫైట్ చేద్దామని సీఎం అన్నారు. ఈ విషయంలో నేతలు రాజకీయాలకతీతంగా పొరాలడాలన్నారు.

# మెడికల్ కాలేజీల్లో వాటిని రద్దు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**తెలంగాణ :** తెలంగాణ రాష్ట్రంలోని వైద్య కళాశాలలు, వాటి అనుబంధ బోధనాసుపత్రుల్లో వైద్య విద్య నాణ్యతను పెంపొందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వివిధ ప్రభుత్వ వైద్య సంస్థల్లో డిప్యుటేషన్‌పై పనిచేస్తున్న అసిస్టెంట్, అసోసియేట్, పూర్తి స్థాయి ప్రొఫెసర్ల నియామకాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేసింది. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) డాక్టర్ ఎ. నాగేంద్ర కుమార్ అధికారిక ఉత్తర్వులను జారీ చేశారు. తాజా ఆదేశాల ప్రకారం.. డిప్యుటేషన్లలో ఉన్న ఆయా వైద్య అధ్యాపకులు తమ అసలు పోస్టింగ్‌లకు తక్షణమే తిరిగి వెళ్లి విధుల్లో చేరాలని స్పష్టం చేయబడింది.

### ఎన్ఎంసీ హెచ్చరికలు..

ఈ నిర్ణయం వెనుక బలమైన కారణం ఉంది. దేశవ్యాప్తంగా వైద్య విద్య ప్రమాణాలను పర్యవేక్షించే నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ), తెలంగాణలోని 26 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో మౌలిక సదుపాయాలు, బోధనా సిబ్బంది కొరత వంటి నిబంధనల ఉల్లంఘనలను గుర్తించింది. ఈ లోపాలపై వివరణ కోరుతూ ఎన్ఎంసీ.. రాష్ట్ర హెల్త్ సెక్రటరీ, డీఎంఈలను ఈ నెల 18న స్వయంగా హాజరుకావాలని షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఎన్ఎంసీ నిబంధనలకు అనుగుణంగా ఫ్యాకల్టీ అందుబాటులో లేకపోవడం వల్ల వైద్య కళాశాలల గుర్తింపునకు ప్రమాదం ఏర్పడుతుంది. సీట్ల సంఖ్య కూడా తగ్గే అవకాశం ఉంటుంది. ఈ కీలక సమావేశానికి ముందు, లోపాలను సరిదిద్దే ప్రయత్నంలో భాగంగానే ప్రభుత్వం ఈ డిప్యుటేషన్ల రద్దు నిర్ణయాన్ని తీసుకుంది. డిప్యుటేషన్లలో ఉన్న 38 మంది అసిస్టెంట్, అసోసియేట్, పూర్తి స్థాయి ప్రొఫెసర్లు ఈ ఉత్తర్వుల పరిధిలోకి వస్తారు. గాంధీ మెడికల్ కాలేజీ, ఉస్మానియా మెడికల్ కాలేజీ, రిమ్స్ (ఆదిలాబాద్), నిజామాబాద్, మహేశ్వరం, యాదాద్రి, వికారాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలు మినహా.. మిగిలిన 26 కళాశాలలు ఎన్ఎంసీ లేవనెత్తిన సమస్యలకు తక్షణమే స్పందించాలి. డీఎంఈ డాక్టర్ నాగేంద్ర కుమార్ జారీ చేసిన ఉత్తర్వుల్లో, ఈ ఆదేశాలను తక్షణమే అమలు చేయాలని, ఎలాంటి జాప్యం జరిగినా తీవ్రంగా పరిగణిస్తామని ప్రిన్సిపాళ్లు, సూపరింటెండెంట్లను హెచ్చరించారు. అమలుకు సంబంధించిన నివేదికను వెంటనే డీఎంఈ కార్యాలయానికి పంపాలని కూడా సూచించారు. ఈ కఠినమైన ఆదేశాలు వైద్య విద్య ప్రమాణాలను నిలబెట్టడంలో ప్రభుత్వ చిత్తశుద్ధిని తెలియజేస్తాయి. డిప్యుటేషన్లలో ఉన్న అధ్యాపకులు తిరిగి తమ అసలు పోస్టింగ్‌లకు రావడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన బోధన లభిస్తుంది. బోధనాసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వైద్య విద్యను విస్తరించడంలో భాగంగా అనేక కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలను స్థాపించారు. అయితే.. వీటిలో బోధనా సిబ్బంది కొరత, మౌలిక సదుపాయాల లేమి వంటి సమస్యలు తరచుగా ఎదురవుతుంటాయి. ఎన్ఎంసీ వంటి నియంత్రణ సంస్థల ఆడిట్‌లు ఈ లోపాలను వెలుగులోకి తెస్తాయి. ప్రభుత్వం ఇప్పుడు ఈ సమస్యలను పరిష్కరించేందుకు కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇది వైద్య విద్య నాణ్యతను పెంచడంతో పాటు, రాష్ట్రంలోని ప్రజలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవలు అందుబాటులోకి రావడానికి దోహదపడుతుంది. ఈ సంస్కరణలు దీర్ఘకాలంలో రాష్ట్ర వైద్య రంగానికి ప్రయోజనం చేకూరుస్తాయి.



# కూటమి ప్రభుత్వం విఫలం చెందింది




**పాలకొల్లు,జూన్ 18 (ఆకాంక్ష ) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గమైన కుప్పంలో ఒక మహిళను అత్యంత కిరాతకంగా చెట్టుకు కట్టేసి కొట్టిన ఘటన అత్యంత హేయమైన చర్య అని రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ప్రదాన కార్యదర్శి కర్రా జయ సరిత అన్నారు. బుధవారం పాలకొల్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జయ సరిత మాట్లాడుతూ బాధిత మహిళ ను చెట్టుకు కట్టేసి కొట్టిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మహిళలపై మైనర్ బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలు మానభంగాలు అరికట్టే ప్రయత్నం చేయడం లో కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమైందని జయ సరిత విమర్శించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు, జిల్లా యువజన విభాగం ప్రదాన కార్యదర్శి దేవ రాజేష్, వీరా మల్లికార్జునుడు, రామానుజుల చిన మదు, నాతి చరణ్ కుమార్, హేమలత, కుమారి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.